

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :176 | శనివారం అక్టోబర్ 17, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5



కార్ల తయారీ పరిశ్రమలకు
హైదరాబాద్ బెస్ట్ ప్లేస్
- జహీరాబాద్ నిమ్జ్‌లో హ్యుందాయ్ ఆర్ అండ్ డీ కేంద్రం

- రూ.8,528 కోట్ల భారీ పెట్టుబడి
- 4,276 ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- 678 ఎకరాల్లో దశలవారీగా ప్రాజెక్టు అభివృద్ధి
- పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తాం
- త్వరలో కేంద్రానికి శంకుస్థాపనకు సన్నాహాలు

హైదరాబాద్:
కార్ల తయారీ పరిశ్రమ స్థాపించడానికి హైదరాబాద్ అనువైన ప్రాంతమని సీఎం రేవంత్ రెడ్డి హ్యుందాయ్ ఇండియా సంస్థకు తెలిపారు. తెలంగాణలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. శుక్రవారం (అక్టోబర్ 16) ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో సీఎం రేవంత్ తో హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ (HMIE) మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యోన్ చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం సమావేశమైంది.
"భౌగోళికంగా తెలంగాణ దేశంలో మధ్య భాగంలో ఉంది. దేశంలోని ఆరు ప్రధాన మెట్రో నగరాల్లో హైదరాబాద్ కాస్మోపాలిటన్ నగరంగా, అత్యంత సురక్షితమైనదిగా, జీవించేందుకు అత్యంత అనుకూలమైన నగరంగా గుర్తింపు పొందింది" అని ఈ సందర్భంగా సీఎం ఇక్కడి సానుకూల పరిస్థితులను వివరించారు. మ్యాప్‌లుచూడండి

జహీరాబాద్‌లోని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ (NIMZ) లో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ (HMIE) సమగ్ర గ్లోబల్ ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.నిమ్జ్ లో రూ. 8,528 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న హ్యుందాయ్ కేంద్రం ద్వారా మొత్తం 4,276 ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యాన్ని నిర్ణీత

మిగతాది 2లో

BRS ఆస్తులు రూ.1,509 కోట్లు..
ఒక్క ఏడాదిలోనే ఖర్చు రూ.162 కోట్లు


మిగతాది 2లో

రాహుల్ తాటాకు చప్పుళ్లకు
మోదీ ప్రభుత్వం భయపడదు

- 2029 వరకు మోదీనే ప్రధాని
- ప్రభుత్వాన్ని కూల్చుతామనడం దుష్ప్రచారమే
- ప్రజల తీర్పును అవమానిస్తున్న రాహుల్‌గాంధీ
- కేంద్రాన్ని దెబ్బతీసేందుకు ప్రతిపక్షాల కుట్ర
- ప్రపంచ ఆర్థిక సంక్షోభంలోనూ భారత్ అభివృద్ధి

హైదరాబాద్:
రాజ్యాంగం ఇచ్చిన ప్రజాస్వామ్య హక్కులను ప్రతిపక్ష పార్టీలు దుర్వినియోగం చేస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. దేశంలో అరాచకం సృష్టించేందుకు, కేంద్రాన్ని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. పది నెలల్లో మోదీ ప్రభుత్వం కూలిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు.


2లో


2లో

'సిబ్బంది'ని పిలిపించుకున్న రూబియో.. జైశంకర్‌పై రాహుల్ అనుచిత వ్యాఖ్యలు

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత పర్యటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఈ పర్యటనపై భారత విదేశాంగ శాఖ అధికారులు గందరగోళానికి గురవుతున్నారని అన్నారు. అంతేకాదు.. విదేశాంగ మంత్రి జైశంకర్ ను.. పరోక్షంగా 'రూబియో సిబ్బంది' అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు.

సీఎం సొంత జిల్లాలో ప్రాజెక్టులు
ఎందుకు పూర్తి

- ఎల్‌నినో హెచ్చరికలను ఎందుకు పట్టించుకోలేదు?
- 30 నెలలైనా పాత ప్రభుత్వాన్నే తిడతారా?
- పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తి చేస్తారు?
- మిషన్ భగీరథతో ఇంటింటికీ నీరివ్వాలి
- మేడిగడ్డ మరమ్మతులు చేస్తారా? లేదా?


2లో..

దసరా కోసం 7 వేల ప్రత్యేక బస్సులు

- దసరాకు ఊరెళ్లే ప్రయాణికుల కోసం 7 వేల ప్రత్యేక బస్సులు: టీజీఎస్ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి
- జూబ్లీ బస్ స్టేషన్ (JBS) లో ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలన
- ఇప్పటివరకు 95 శాతం ప్రత్యేక బస్సులను విజయవంతంగా నడిపిన టీజీఎస్ ఆర్టీసీ
- అక్టోబర్ 17, 18,19 తేదీల్లో రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు నడిపేందుకు ఆదేశాలు
- పండుగ తర్వాత తిరుగు ప్రయాణానికి కూడా భారీగా ప్రత్యేక సర్వీసులు సిద్ధం : నాగిరెడ్డి




2లో

ఇది కాలం తెచ్చిన కరవు
కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరవు: కేటీఆర్

- నీటి ఎద్దడికి కాంగ్రెస్ నిర్లక్ష్యమే కారణం
- గోదావరి, కృష్ణా జలాలను వృథా చేశారు
- ఎత్తిపోతల పథకాల పంపులు ఆన్ చేయలేదు
- రిజర్వాయర్లు, చెరువులు నింపే అవకాశం ఉన్నా పట్టించుకోలేదు
- ఎల్‌నినో హెచ్చరికలున్నా ముందస్తు చర్యలు శూన్యం

హైదరాబాద్:
రాష్ట్రంలో నెలకొన్న నీటి ఎద్దడికి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈమేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. ఇది కాలం తెచ్చిన కరవు కాదని.. కాంగ్రెస్ తెచ్చిన కరవు అని కేటీఆర్ ఆరోపించారు.



సిద్దిపేటలో 12 వేల ఇందిరమ్మ ఇళ్లు కట్టించాం: మంత్రి వివేక్

- కేసీఆర్ హయాంలో కట్టింది 12 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లే
- రెండేళ్లలోనే 12 వేల ఇళ్ల నిర్మాణం
- కేసీఆర్ ఆస్తుల పెరుగుదలపై రేవంత్ ప్రశ్నలు
- ఉద్యమానికి ముందు 22 ఎకరాలు.. ఆ సమయంలో 42 ఎకరాలు
- అధికారంలోకి వచ్చాక 330 ఎకరాలు ఎలా వచ్చాయి?

కేసీఆర్ హయాంలో సిద్దిపేటలో 12 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు మాత్రమే కడితే.. తమ ప్రభుత్వం వచ్చాక రెండేళ్లలోనే 12 వేల ఇందిరమ్మ ఇళ్ళు కట్టించమని అన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. శుక్రవారం (అక్టోబర్ 16) సిద్ధిపేటలో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు.

మిగతాది 2లో

మోడల్ స్కూల్ విద్యార్థులకు జేఈఈ, నీట్ కోచింగ్

హైదరాబాద్:
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జాతీయస్థాయి పోటీ పరీక్షల కోచింగ్ అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. మోడల్ స్కూళ్లలో 29 యంగ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేయనుంది. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు పాఠశాల విద్య డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.



2లో..

రామ్మోహన్‌రెడ్డిని గెలిపించండి:
మంత్రి పొన్నం ప్రభాకర్

- పట్టభద్రుల సమస్యలను పరిష్కరిస్తాం
- ఓటు నమోదు చేసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడండి
- ఓట్ల తొలగింపు కుట్రలను తిప్పికొట్టాలి
- ఉద్యోగులు, న్యాయవాదులు, టీచర్ల సమస్యలకు పరిష్కారం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలి



హైదరాబాద్:
సర్ ప్రక్రియ ద్వారా ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని.. పట్టభద్రులు అందరూ తమ ఓటును నమోదు చేసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

మిగతాద్ది 2 లో



2లో..

రష్యా సైన్యంలో చేరిన తెలంగాణ వాసులు సురక్షితమేనా..?

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబర్ 17, 2026

కార్ల తయారీ పరిశ్రమలకు హైదరాబాద్ బెస్ట్ ప్లేస్

మొదటిపేజీ తరువాయి

678 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టును దశలవారీగా అభివృద్ధి చేయనున్నారు. ప్రాజెక్టు పురోగతిని హ్యుందాయ్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి గారికి వివరించింది. రానున్న కొన్ని నెలల్లో ఈ కేంద్రానికి శంకుస్థాపనకు సిద్ధం చేయనున్నట్టు తెలిపారు.

2024లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు (WEF) సమావేశాల సందర్భంగా, తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం హ్యుందాయ్ మోటార్స్ ప్రతినిధులతో సమావేశమైంది. అనంతరం, 2025 జూన్‌లో హ్యుందాయ్ ప్రతిపాదించిన ప్రతిష్ఠాత్మక ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు మంత్రివర్గ పారిశ్రామిక, పెట్టుబడుల ప్రోత్సాహక ఉపసంఘం ఆమోదం తెలిపింది.

తెలంగాణలో కార్ల తయారీ పరిశ్రమను స్థాపించేందుకు రాష్ట్రం అత్యంత అనుకూలమైన ప్రదేశమని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ప్రత్యేక మొబిలిటీ క్లస్టర్లు, రహదారి, విమాన, రైలు మార్గాల ద్వారా బలమైన రవాణా మౌలిక సదుపాయాలు, భవిష్యత్తులో ఓడరేవులతో హైస్పీడ్ రవాణా అనుసంధానాన్ని అభివృద్ధి చేసే ప్రణాళికలు రాష్ట్రానికి మరింతగా అనుకూలంగా మారుతాయని వివరించారు. మ్యాప్‌లుచూడండి

తయారీ రంగం అభివృద్ధి కోసం పెరి-అర్బన్ రీజియన్ (PURE) వంటి ప్రణాళికాబద్ధమైన ప్రాంతీయ అభివృద్ధి నమూనాల ద్వారా తెలంగాణ వేగవంతమైన పారిశ్రామిక విస్తరణకు సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలతో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించాలన్న ప్రభుత్వ దార్శనికతను ముఖ్యమంత్రి వివరించారు. 2026లో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనాల్సిందిగా హ్యుందాయ్ నాయకత్వ బృందాన్ని ఆహ్వానించారు.

HMIE మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యోన్ చో మాట్లాడుతూ.. “తెలంగాణ అభివృద్ధి ప్రస్థానంలో మా భాగస్వామ్యాన్ని కొనసాగిస్తాం” అని తెలిపారు. హైదరాబాద్‌లో హ్యుందాయ్ మోటార్స్ ఇప్పటికే హైటెక్ సిటీలోని కేంద్రం అధునాతన వాహన ఇంజినీరింగ్‌కు సంబంధించిన పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా సేవలందిస్తోంది.

హ్యుందాయ్ ఇండియా ఇంజినీరింగ్ సామర్థ్యాలను మరింత విస్తరించే క్రమంలో, జహీరాబాద్ నిమ్జ్ లో ఏర్పాటు చేయనున్న ఆర్ అండ్ డీ కేంద్రం, భారీ వాహన పరీక్షా కేంద్రం వాహనాల పరీక్షలు, పనితీరు ధ్రువీకరణ, ఇంజినీరింగ్ ప్రక్రియల మెరుగుదలలో

దసరా కోసం 7 వేల ప్రత్యేక బస్సులు

మొదటిపేజీ తరువాయి

దసరాను పురస్కరించుకుని సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం TGSRTC 7వేల ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ ఎండీ వై.నాగిరెడ్డి తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుంచి ఇప్పటివరకు సుమారు 95 శాతం బస్సులను విజయవంతంగా నడిపినట్లు పేర్కొన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చామని వెల్లడించారు.

శుక్రవారం హైదరాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ (JBS) ను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు (ఈడీలు) సిహెచ్. వెంకన్న, ఏ. శ్రీధర్‌లతో కలిసి ఎండీ నాగిరెడ్డి గంటకు పైగా బస్ స్టేషన్‌లో పర్యటించారు. ప్రయాణికులతో నేరుగా ముచ్చటించి, వారికి కల్పిస్తున్న ఏర్పాట్లు, సౌకర్యాలు, మౌలిక వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్ స్టేషన్‌లో ప్రయాణికుల కోసం చేసిన ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎండీ వై.నాగిరెడ్డి మాట్లాడుతూ.. “ఈ నెల 17, 18 తేదీల్లో ప్రయాణికుల రద్దీ చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, రద్దీకి అనుగుణంగా అవసరమైన ప్రాంతాల్లో అదనపు బస్సులను నడపాలి. దసరా ప్రత్యేక బస్సుల నిర్వహణలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. పండుగ ముగిసిన అనంతరం తిరిగి నగరాలకు చేరుకునే ప్రయాణికుల కోసం కూడా ఇదే తరహాలో ప్రత్యేక బస్సు సర్వీసులను సిద్ధం చేయాలి” అని ఆదేశించారు.

బస్ స్టేషన్లలో తాగునీరు, విశ్రాంతి వసతులు, పారిశుద్ధ్యం, భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని నాగిరెడ్డి స్పష్టం చేశారు. ప్రయాణికులు తమ ముందస్తు రిజర్వేషన్లను అధికారిక వెబ్‌సైట్ www.tgsrtcbus.in ద్వారా బుక్ చేసుకోవాలని కోరారు.

ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం, వివరాల కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 లను సంప్రదించాలని సూచించారు. ప్రయాణికులందరూ టీజీఎస్ఆర్టీసీ సేవలనే వినియోగించుకుని సురక్షితంగా, ప్రశాంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రయాణికులకు వై.నాగిరెడ్డి

రష్యా సైన్యంలో చేరిన తెలంగాణ వాసులు సురక్షితమేనా..?

మొదటిపేజీ తరువాయి

రష్యా సైన్యంలో ఏజెంట్స్ మోసపూరిత మాటలతో చేరిన నలుగురు తెలంగాణ వాసులు సురక్షితమేనా..?, పూర్తి వివరాలు తెలుపాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకు సీఎం ప్రజావాణి రాష్ట్ర ఇంచార్జ్ గద్వాల్ విజయలక్ష్మి సూచించారు.

శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో జరిగిన 262వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో రష్యా సైన్యంలో చిక్కుకున్న నలుగురు వ్యక్తుల కుటుంబ సభ్యులు మరోసారి వచ్చి గద్వాల్ విజయలక్ష్మిని కలిసి తమ వారి ఆచూకీ కనుగొనాలని కోరారు.

నిజాంబాద్ జిల్లా నిజామాబాద్ ఉమ్మడి జిల్లా కు చెందిన భూక్య రవీందర్ సిద్దుల అశోక్ ప్రకాష్ మహమ్మద్ అబ్జర్ ఖాన్ లను రష్యాలో ఆయిల్ కంపెనీలో ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి తీసుకెళ్లి మాయమాటలు చెప్పి రష్యా సైన్యంలో చేర్పించడంతో ఆ నలుగురు భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులు సీఎం ప్రజావాణిని ఆశ్రయించారు.

ఈ నలుగురిని మోసపూరితంగా రష్యాకు తరలించిన ఏజెంట్ ఉత్తరప్రదేశ్‌కు చెందిన గౌరవ్ ను నిజామాబాద్ జిల్లా పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక కోర్టులో హాజరు పరచగా.. కోర్టు ఆదేశాల మేరకు అతన్ని స్థానిక ఖిల్లా జైలుకు తరలించిన విషయం సీఎం ప్రజావాణి ఇంచార్జ్ గద్వాల్ విజయలక్ష్మి దృష్టికి వచ్చింది. వెంటనే నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో ఫోన్లో మాట్లాడిన గద్వాల్ విజయలక్ష్మి.. రష్యా సైన్యంలో ఆ నలుగురు వ్యక్తులు సురక్షితంగా ఉన్నారా లేదా అన్న విషయం ఆరా తీసి తమకు సమాచారం ఇవ్వాలని, దాన్ని బట్టి ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఆ వివరాలు త్వరలోనే తెలుపుతామని నిజామాబాద్ సిపి సమాధానం ఇచ్చారు.

కాగా హైదరాబాద్ నగరం ఉప్పల్ కు చెందిన జయంత్ అనే విద్యార్థి కూడా రష్యాకు చదువుకోవడానికి వెళ్లి పౌరసత్వం ఆశతో రష్యా పోలీస్ విభాగంలో చేరిన విషయం కూడా సీఎం ప్రజావాణిలో ఫిర్యాదు అందింది.

సీఎం ప్రజావాణిలో 105 దరఖాస్తులు

మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో శుక్రవారం నిర్వహించిన 262వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో 105 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ శాఖకు 25, హోం శాఖకు 14, బీసీ శాఖకు 15, ఇతర శాఖలకు 51 దరఖాస్తులు అందాయి. ఈ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో స్టేట్ ఇంచార్జ్ గద్వాల్ విజయలక్ష్మి, నోడల్ అధికారి కే. విద్యాసాగర్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏ.సీ.పీ. ఉమేందర్, ఎన్. ఆర్. ఐ. సలహా మండలి వైస్ చైర్మన్ మంద భీం రెడ్డి, సభ్యులు చెన్నమనేని శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

BRS ఆస్తులు రూ.1,509 కోట్లు.. ఒక్క ఏడాదిలోనే ఖర్చు రూ.162 కోట్లు

మొదటిపేజీ తరువాయి

దేశంలోనే రిచెస్ట్ రీజనల్ పార్టీల్లో ఒకటైన బీఆర్ఎస్ పార్టీ ఆస్తుల వివరాలు వెల్లడయ్యాయి. బీఆర్ఎస్ కు వివిధ రూపాల్లో మొత్తం రూ.1,509 కోట్ల ఆస్తులున్నాయి. వివిధ బ్యాంకుల్లో నగదు రూపంలో రూ.1,431 కోట్లు, రుణాలు, అడ్వాన్సులు, డిపాజిట్ల రూపంలో రూ.11.77 కోట్లు, భవనాలు, ఇతరత్రా భౌతిక వస్తు రూపంలో రూ.66.26 కోట్ల ఆస్తులున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘానికి ఆ పార్టీ సమర్పించిన 2025-26 ఫైనాన్షియల్ ఇయర్ ఆడిట్ రిపోర్ట్ ద్వారా వెల్లడైంది. ఈ ఆస్తుల వివరాలు 2026, మార్చి 31 నాటికి సంబంధించినవి. మ్యాప్‌లుచూడండి

2025-26 సంవత్సరంలో గులాబీ పార్టీ వివిధ రూపాల్లో రూ.114 కోట్లు ఆర్జించింది. ఇందులో డొనేషన్ల రూపంలో రూ.16.44 కోట్లు, రుసుములు చందాల రూపంలో రూ.27.60 లక్షలు, డిపాజిట్లపై వడ్డీలు, అద్దెలు తదితర మార్గాల్లో రూ.97.76 కోట్ల ఆదాయం వచ్చినట్లు ఆ పార్టీ తెలిపింది.

ఏడాదిలో బీఆర్ఎస్ ఖర్చు రూ.162 కోట్లు

2025-26 ఫైనాన్షియల్ ఇయర్?లో బీఆర్ఎస్ పార్టీ భారీగా ఖర్చు పెట్టింది. పార్టీ కార్యకలాపాల కోసం ఏడాదిలో రూ.162 కోట్లు వెచ్చించినట్లు ఈసీకి సమర్పించిన ఆడిట్ రిపోర్టులో ఆ పార్టీ తెలిపింది. ఇందులో సాధారణ ప్రచార కార్యక్రమాల కోసం రూ.137 కోట్లు, ఉద్యోగుల వేతనాలకు రూ.1.53 కోట్లు, పరిపాలన, సాధారణ ఖర్చులకు రూ.16.88 కోట్లు, ఇతరత్రా రూపాల్లో రూ.6.84 కోట్లు ఖర్చు అయినట్లు పేర్కొంది.

ఆదాయం కంటే ఖర్చే ఎక్కువ

2025-26 ఆర్థిక సంవత్సరంలో బీఆర్ఎస్?కు రూ.114 కోట్ల ఆదాయం రాగా.. రూ.162 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యింది. అంటే.. ఈ ఫైనాన్షియల్ ఇయర్?లో బీఆర్ఎస్ ఆదాయం కంటే ఖర్చే ఎక్కువ. ఆర్థిక సంవత్సరంలో సమకూరిన ఆదాయం కంటే ఇది రూ.48.43 కోట్లు అధికం. రాబడి కంటే ఖర్చు ఎక్కువ కావడంతో బీఆర్ఎస్ పార్టీ ఆస్తులు రూ.1,551 కోట్ల నుంచి రూ.1,503 కోట్లకు తగ్గింది.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం రూ.1.60 కోట్లు ఖర్చు

2025, నవంబర్?లో జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం రూ.1.60 కోట్లు ఖర్చు చేసినట్లు ఈసీకి సమర్పించిన ఫైనాన్షియల్ ఆడిట్ రిపోర్టులో బీఆర్ఎస్ వెల్లడించింది. ఇక, ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రచారం కోసం బీఆర్ఎస్ ఓవరాల్?గా రూ.137 కోట్ల ఖర్చు చేయగా.. ఇందులో ప్రకటనల కోసం రూ.53.68 కోట్లు, సాధారణ ప్రచారం కోసం రూ.24.85 కోట్లు, బహిరంగ సభల కోసం రూ.57.51 కోట్లు వెచ్చించినట్లు తెలిపింది. పరిపాలన, సాధారణ వ్యయాల్లో అత్యధికంగా న్యాయ సేవల కోసం రూ.13.39 కోట్లు ఖర్చుచేసినట్లు ఆ పార్టీ పేర్కొంది.

మోడల్ స్కూల్ విద్యార్థులకు జేఈఈ, నీట్ కోచింగ్

మొదటిపేజీ తరువాయి

29 జిల్లాల్లో ఒక్కో కేంద్రం చొప్పున ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలకు ఈ జాబితాలో మినహాయింపు ఇచ్చారు. ఈ కేంద్రాల ద్వారా విద్యార్థులకు ఐఐటీ--జేఈఈ, నీట్, క్లాట్ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ఐఐటీ--జేఈఈ, నీట్ కేంద్రాల్లో ఆరుగురు చొప్పున, క్లాట్ కేంద్రాల్లో ఐదుగురు చొప్పున బోధనా సిబ్బందిని నియమించనున్నారు. అర్హతలు, బోధనానుభవం, సంబంధిత సబ్జెక్టుల్లో నైపుణ్యం ఆధారంగా పార్ట్‌టైమ్ గెస్ట్ ఫ్యాకల్టీని ఎంపిక చేయనున్నారు.

ఎంపికైన అధ్యాపకులు గంటల ప్రాతిపదికన 152 పని దినాలపాటు విద్యార్థులకు బోధించనున్నారు. కాన్సెప్ట్ ఆధారిత బోధన, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, సందేహాల నివృత్తి, అసైన్‌మెంట్లు, మాక్ టెస్టులు, వెనుకబడిన విద్యార్థులకు అదనపు సహాయం అందించనున్నారు. ఈ కార్యక్రమం అమలుకు ప్రభుత్వం రూ.3.73 కోట్లను విడుదల చేసింది. పథకం ద్వారా 29 కేంద్రాల్లోని 3,920 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది.

22న సీపీగేట్--2026 మూడో జాబితా

ఉస్మానియా యూనివర్సిటీ: టీజీ సీపీగేట్--2026 కౌన్సెలింగ్‌లో భాగంగా వివిధ పీజీ కోర్సులలో సీటు సాధించిన విద్యార్థుల మూడో జాబితాను ఈ నెల 22న ప్రకటించనున్నట్లు అడ్మిషన్స్ కన్వీనర్ ప్రొ.పాండురంగారెడ్డి గురువారం తెలిపారు.

ఓయూతో పాటు రాష్ట్రంలోని 8 వర్సిటీలలో ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఇతర పీజీ కోర్సులలో ప్రవేశాలకు జరిగిన 1, 2వ ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌ల అనంతరం మిగిలిన 30 వేల సీట్లకు 3వ విడత కౌన్సెలింగ్‌కు 13 వేల మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. అందులో సుమారు 6 వేల మందికి సీట్లను కేటాయించనున్నట్లు చెప్పా రు. ఇక రెండో విడత కౌన్సెలింగ్ సీటు సాధించిన విద్యార్థులు ఈ నెల 17 వరకు ఆయా కాలేజీలలో రిపోర్టు చేయవచ్చని ప్రొ.పాండురంగారెడ్డి పేర్కొన్నారు. పూర్తి వివరాలను ఉస్మానియా వెబ్‌సైట్లో

సీఎం సొంత జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదు?: కవిత

మొదటిపేజీ తరువాయి

ఎల్‌నినోపై 10 నెలల ముందు నుంచే హెచ్చరికలు ఉన్నా.. ప్రభుత్వం పట్టించుకోలేదని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత విమర్శించారు. ఇప్పుడేమో సీఎం రేవంత్‌రెడ్డి పంటలు వేయొద్దని రైతులను కోరుతున్నారని ఆక్షేపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 30 నెలలు దాటినా ఇంకా.. పాత ప్రభుత్వాన్నే తిడుతూ కాలక్షేపం చేస్తున్నారన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు.

సీఎం సొంత జిల్లా పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని కవిత ప్రశ్నించారు. మిషన్ భగీరథను పూర్తి స్థాయిలో నిర్వహించి, ఇంటింటికీ నీరివ్వాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డకు మరమ్మతు చేస్తారా.. లేదా పాత ప్రభుత్వాన్నే తిట్టుకుంటూ గడిపేస్తారా? అని ప్రశ్నించారు. తోడబుట్టిన వారిని కూడా కిరాయి మనుషులతో తిట్టిస్తున్న వ్యక్తి కేటీఆర్ అని మండిపడ్డారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు మోటార్లతో నీరు తరలిస్తున్నారో లేదో తెలియదని.. చాలా మంది ఎమ్మెల్యేల పొలాలకు మోటార్లు ఉన్నట్లు తెలిసిందని కవిత వ్యాఖ్యానించారు.

రాహుల్ తాటాకు చప్పుళ్లకు మోదీ ప్రభుత్వం భయపడదు: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన తీర్పును అవమానించేలా రాహుల్‌గాంధీ వ్యవహరిస్తున్నారని అన్నారు.

“ 2029 వరకు ప్రధానిగా మోదీ ఉండాలని ప్రజలు తీర్పునిచ్చారు. బంగ్లాదేశ్, శ్రీలంకలో చేసినట్లు ప్రభుత్వాన్ని కూల్చుతామని దింపుడుకల్లం ఆశలు పెట్టుకున్నారు. ప్రపంచమంతా ఆర్థిక సంక్షోభంలో ఉంటే.. భారత్ మాత్రం అభివృద్ధి చెందుతోంది. రాహుల్ గాంధీ తాటాకు చప్పుళ్లకు మోదీ ప్రభుత్వం భయపడదు” అని కిషన్‌రెడ్డి అన్నారు.

ఇది కాంగ్రెస్ తెచ్చిన కరవు: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

“ఈ ఏడాది జూన్ 1 నుంచి ఇప్పటి వరకు 750 టీఎంసీలకు పైగా గోదావరి నీటిని, 250 టీఎంసీల కృష్ణా జలాలను దిగువకు విడుదల చేశారు. గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. కన్నెపల్లి, దేవాదుల పంపులను సక్రమంగా వినియోగించి గోదావరిపై ఉన్న రిజర్వాయర్లు, చెరువులను నింపే అవకాశం ఉన్నా పట్టించుకోలేదు. మరోవైపు పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాల పంపులను ఆన్ చేయకుండా కృష్ణా జలాలను వృథా చేశారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు తగ్గే అవకాశం ఉందని మార్చి నుంచే వాతావరణ నిపుణులు హెచ్చరించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదు” అని కేటీఆర్ విమర్శించారు.

సిద్దిపేటలో 12 వేల ఇందిరమ్మ ఇళ్లు కట్టించాం: మంత్రి వివేక్

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ కు ఉద్యమం సమయంలో ఆస్తులు ఎలా పెరిగాయని సీఎం రేవంత్ అసెంబ్లీలో ప్రశ్నించారని.. కేసీఆర్ సీఎం అయ్యాక పదేళ్లలో ఆస్తులు ఎన్ని రెట్లు పెరిగాయి అన్నది సీఎం రేవంత్ అసెంబ్లీలో చెప్పారని అన్నారు మంత్రి వివేక్.
తెలంగాణ ఉద్యమానికి ముందు కేసీఆర్ కు 22 ఎకరాలు ఉంటే.. ఉదయమ సమయంలో 42 ఎకరాలు కొన్నాడని అన్నారు.ఆ తర్వాత అధికారంలోకి వచ్చాక 330 ఎకరాలు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు మంత్రి వివేక్ వెంకటస్వామి.

రామ్మోహన్‌రెడ్డిని గెలిపించండి:

మంత్రి పొన్నం ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి

సర్ పేరిట జరుగుతున్న కుట్రలను పట్టభద్రులు తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం (అక్టోబర్ 17) గాంధీ భవన్ లో హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి సన్నాహక సమావేశం జరిగింది. మ్యాప్‌లుచూడండి

హైదరాబాద్ ఇంచార్జ్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ ఈ సమావేశంలో పాల్గొని ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్?రోల్ మెంట్?కు సంబంధించి నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని నేతలకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని హైదరాబాద్ జంట నగరాలలో ఉన్న పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యోగ, న్యాయవాదుల, టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్ నగర్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డి గెలుపుకు సహకరించాలని కోరారు. పట్టభద్రుల సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని పేర్కొన్నారు.

'సిబ్బంది'ని పిలిపించుకున్న రూబియో.. జైశంకర్‌పై రాహుల్ అనుచిత వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

రూబియో పర్యటనపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ గురువారం మాట్లాడారు. తమ విదేశాంగ మంత్రి ముంబయిలో భారత ప్రభుత్వ అధికారులతో సమావేశం కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో జైశంకర్ పాల్గొంటారని అనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "రూబియో తన సిబ్బందిని ముంబయికి రావాలని ఆదేశించారు. మోదీజీ.. విదేశాంగ మంత్రిత్వ శాఖలోని మీ అధికారులు ఏం జరుగుతుందో అర్థంకాక గందరగోళానికి గురవుతున్నారు. వారికి మీరు వివరించాలేమో..! లేదంటే నన్ను చెప్పమన్నా సరే..!" అని కాంగ్రెస్ నేత రాసుకొచ్చారు.

బంగ్లాదేశ్ లాంటి 'పాలన మార్పు' కావాలట.. విపక్షాలకు రాజ్‌నాథ్ కౌంటర్
మార్కో రూబియో వచ్చేవారం భారత్‌కు రానున్నారు. పర్యటనలో భాగంగా గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో గల రిలయన్స్ యూనిట్‌ను సందర్శిస్తారు. ఆ తర్వాత ముంబయిలోని పలువురు వ్యాపారవేత్తలు, అధికారులతో సమావేశం కానున్నారు. ఈ క్రమంలోనే జైశంకర్-రూబియో భేటీ కూడా ఉండొచ్చని సమాచారం. ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యం, ప్రాంతీయాభివృద్ధిలో పరస్పర సహకారం వంటి అంశాలపై వీరు చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబర్ 17, 2026

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు.

ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో తాగునీటి వనరుల సంరక్షణకు జలమండలి కార్యాచరణ

హైదరాబాద్ అక్టోబర్ 16 జన తెలంగాణ

నవంబర్ 1 నుంచి డయల్ -ఏ-గ్రీన్ టాంకర్ సరఫరాకు సన్నాహాలులి

చ నిర్మాణ రంగం, పరిశ్రమల్లో తాగునీటికి ప్రత్యామ్నాయంగా శుద్ధి చేసిన నీటి వినియోగానికి ప్రాధాన్యం

తొలి దశలో రోజుకు 100 ఎంఎల్‌డీ శుద్ధి చేసిన నీటి వినియోగం లక్ష్యంలి

గ్రీన్ వాటర్ ట్యాంకర్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా బుకింగ్, సరఫరా, ట్రాకింగ్ సదుపాయాలు

ప్రైవేట్ ఎస్టీపీల్లో మిగులు నీటిని సద్వినియోగం చేసుకునేందుకు చర్యలులి

జలమండలికి పూర్తి సహకారం అందిస్తామన్న క్రెడాయ్, టీబీఎఫ్, నెరెడ్కో నిర్మాణ రంగ సంస్థల ప్రతినిధులు

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్మాణ రంగ సంస్థలతో జలమండలి ప్రత్యేక సమావేశం

ఎల్-నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు, సింగూరు--మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలపై పెరుగుతున్న ఒత్తిడి నేపథ్యంలో రానున్న వేసవిలో హైదరాబాద్ నగరానికి తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన ఆదేశాల మేరకు జలమండలి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. ఇందులో భాగంగా నిర్మాణ రంగం, పరిశ్రమలు, ఇతర తాగునీరు అవసరం లేని పనులకు శుద్ధి చేసిన మురుగునీటిని వినియోగించేలా ప్రోత్సహించేందుకు శుక్రవారం జలమండలి ప్రధాన కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఐఏఎస్ ఆధ్వర్యంలో క్రెడాయ్, నరెడ్కో, టీబీఎఫ్ తదితర నిర్మాణ రంగ సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

రానున్న ఎనిమిది నెలల పాటు తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించడం, భూగర్భజలాల వినియోగాన్ని నియంత్రించడం, ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని నిర్మాణ రంగ అవసరాలకు మళ్లించడం, ప్రత్యామ్నాయ సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై చర్చించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా జలమండలి చేపడుతున్న నీటి సంరక్షణ చర్యలకు పూర్తి సహకారం అందిస్తామని నిర్మాణ రంగ సంస్థల ప్రతినిధులు తెలిపారు.



నవంబర్ 1 నుంచి డయల్ -ఏ-గ్రీన్ టాంకర్:

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తదుపరి వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు ఎనిమిది నెలల కాలం అత్యంత కీలకమని ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమయంలో తాగునీటి వనరులపై అనవసర ఒత్తిడి పడకుండా నీటి వినియోగాన్ని క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా నిర్మాణ పనులు, పరిశ్రమలు, పార్కులు, గ్రీన్‌బెల్టులు, ల్యాండ్‌స్కేపింగ్ వంటి అవసరాలకు సాధ్యమైనంత మేరకు శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

శుద్ధి చేసిన నీటి లభ్యత, నాణ్యతా ప్రమాణాలు, రవాణా సదుపాయాలు, సరఫరా సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని అమలు విధానాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన సమగ్ర మార్గదర్శకాలు, విధివిధానాలను ఖరారు చేసి త్వరలో ఉత్తర్వులు జారీ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. నవంబర్ 1 నుంచి ఈ కార్యాచరణను ప్రారంభించాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నిర్మాణ రంగ సంఘాలు తమ సభ్యులతో సంప్రదింపులు జరిపి, భూగర్భజలాలు, తాగునీటికి ప్రత్యామ్నాయంగా శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా అవగాహన కల్పించాలని కోరారు. నిర్మాణ అవసరాలకు సరఫరా చేసే శుద్ధి చేసిన నీరు నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని, నిబంధనలు ఉల్లంఘించే సరఫరాదారులపై చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

గ్రీన్ వాటర్ ట్యాంకర్ డిజిటల్ ప్లాట్‌ఫామ్:

శుద్ధి చేసిన నీటిని అవసరమైన వినియోగదారులకు సులభంగా, పారదర్శకంగా అందించేందుకు ప్రత్యేకంగా గ్రీన్ వాటర్ ట్యాంకర్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ అభివృద్ధి చేస్తున్నట్లు ఎండీ తెలిపారు. ఇందులో నీటి సరఫరాదారులు, ట్యాంకర్ నిర్వాహకులు, నిర్మాణ సంస్థలు, పరిశ్రమలు, ఇతర వినియోగదారులు నమోదు చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

వినియోగదారుల అవసరాలు, సమీపంలోని ఎస్టీపీల్లో అందుబాటులో ఉన్న శుద్ధి చేసిన నీటి పరిమాణం, సరఫరా దూరం, ట్యాంకర్ల లభ్యత వంటి అంశాలను అనుసంధానించి సమర్థవంతమైన సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఆన్‌లైన్‌లో ట్యాంకర్లను బుక్ చేసుకోవడంతో పాటు వాటి కదలికలను ట్రాక్ చేసుకునే సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తీసుకురావాలని ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు.

ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను వారం నుంచి పది రోజుల్లో సిద్ధం చేయాలనే లక్ష్యంతో సాంకేతిక ఏర్పాట్లు చేపడుతున్నట్లు వివరించారు. దీని ద్వారా శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు సరఫరా వ్యవస్థలో పారదర్శకత, సమన్వయం పెరుగుతాయని పేర్కొన్నారు.

ప్రైవేట్ ఎస్టీపీల్లో మిగులు నీటికి సద్వినియోగం:

నగరంలోని గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్ సముదాయాలు, ఇతర ప్రైవేట్ సంస్థల పరిధిలో ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రాలను కూడా ఈ కార్యాచరణలో భాగస్వామ్యం చేయాలని జలమండలి నిర్ణయించింది. ఆయా ఎస్టీపీల శుద్ధి సామర్థ్యం, రోజువారీ నీటి ఉత్పత్తి, అంతర్గత వినియోగం, మిగులు నీటి లభ్యతకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తున్నట్లు ఎండీ తెలిపారు.

ఇప్పటివరకు 51 ప్రైవేట్ ఎస్టీపీలు నమోదు చేసుకున్నాయని, వాటి నుంచి రోజుకు సుమారు 1.5 ఎంఎల్‌డీ మిగులు శుద్ధి చేసిన నీరు అందుబాటులో ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని వివరించారు. ఈ నీటిని వృథాగా వదిలేయకుండా సమీపంలోని నిర్మాణ ప్రాజెక్టులు, పార్కులు, ల్యాండ్‌స్కేపింగ్ తదితర అవసరాలకు వినియోగించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

అవసరమైన మౌలిక సదుపాయాలు, నాణ్యతా ప్రమాణాలు అందుబాటులో ఉన్న ప్రైవేట్ ఎస్టీపీలను తాత్కాలిక నీటి ఫిల్లింగ్ కేంద్రాలుగా వినియోగించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల శుద్ధి చేసిన నీటి లభ్యత పెరగడంతో పాటు ట్యాంకర్ల ప్రయాణ దూరం, రవాణా వ్యయాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందన్నారు.

తొలి దశలో రోజుకు 100 ఎంఎల్‌డీ లక్ష్యం:

నిర్మాణ రంగం, పరిశ్రమలు, పార్కులు, ల్యాండ్‌స్కేపింగ్ తదితర అవసరాలకు శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని పెంచే దిశగా తొలి దశలో రోజుకు 100 ఎంఎల్‌డీ వినియోగాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమావేశంలో వివరించారు. ఈ లక్ష్య సాధనకు అవసరమైన సరఫరా వ్యవస్థలు, ఫిల్లింగ్ కేంద్రాలు, రవాణా సదుపాయాలు, పైప్‌లైన్ అనుసంధానాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.

ఎస్టీపీల నుంచి సమీపంలోని వినియోగ ప్రాంతాలకు నేరుగా పైప్‌లైన్లు ఏర్పాటు చేయడం ద్వారా ట్యాంకర్లపై ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు రవాణా వ్యయాన్ని కూడా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. గేటెడ్ కమ్యూనిటీలు, గోల్ఫ్ కోర్సులు, పార్కులు, నిర్మాణ ప్రాజెక్టులు, ఇతర భారీ వినియోగ ప్రాంతాలను సమీపంలోని ఎస్టీపీలతో అనుసంధానించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.

బొటానికల్ గార్డెన్‌కు ఇప్పటికే ఎస్టీపీ నుంచి పైప్‌లైన్ ఏర్పాటు చేసిన అంశాన్ని ప్రస్తావిస్తూ, సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఇటువంటి నమూనాలను ఇతర ప్రాంతాలకు విస్తరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

సరఫరా వ్యయం తగ్గింపుపై ప్రత్యేక దృష్టి:

శుద్ధి చేసిన నీటి ధర తక్కువగా ఉన్నప్పటికీ, ఎస్టీపీల నుంచి వినియోగ ప్రాంతాలకు ఎక్కువ దూరం రవాణా చేయాల్సి రావడంతో ట్యాంకర్ ఖర్చులు పెరుగుతున్న అంశంపై సమావేశంలో చర్చించారు. శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని విస్తృతం చేయాలంటే సరఫరా వ్యవస్థ వినియోగదారులకు ఆర్థికంగా కూడా అనుకూలంగా ఉండాలని ఎండీ పేర్కొన్నారు.

నీటి పరిమాణం, రవాణా దూరం, ట్యాంకర్ సామర్థ్యం, సరఫరా వ్యయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని సముచిత ధరల విధానాన్ని రూపొందించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. సమీపంలోని ఎస్టీపీల నుంచి నీటిని సరఫరా చేయడం ద్వారా వ్యయాన్ని తగ్గించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు.

అలాగే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, మున్సిపల్ కార్పొరేషన్లు, ఇతర సంబంధిత సంస్థల పరిధిలోని పార్కులు, రహదారుల మధ్యలోని పచ్చదనం, గ్రీన్‌బెల్టులు, ల్యాండ్‌స్కేపింగ్ అవసరాలకు సాధ్యమైనంత మేరకు శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా విభాగాల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు.

నిర్మాణ రంగ సంఘాల భాగస్వామ్యంతో తదుపరి కార్యాచరణ:

శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని పెంచేందుకు నిర్మాణ రంగ సంస్థల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. క్రెడాయ్, ఇతర నిర్మాణ రంగ సంఘాలు తమ సభ్యులతో చర్చించి రోజువారీ నీటి అవసరాలు, సరఫరాకు సంబంధించిన ఇబ్బందులు, నాణ్యతాపరమైన సందేహాలు, సాంకేతిక అంశాలను గుర్తించి జలమండలి దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఈ అంశాలపై మరోసారి సమావేశం నిర్వహించి శుద్ధి చేసిన నీటి లభ్యత, సరఫరా విధానం, నాణ్యతా ప్రమాణాలు, ధరల విధానం, అమలు ప్రక్రియపై స్పష్టత ఇవ్వనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఆచరణ సాధ్యమైన విధానాన్ని రూపొందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి:

రానున్న వేసవిలో నీటి అవసరాలను సమర్థంగా ఎదుర్కోవాలంటే జలమండలి చేపట్టే చర్యలతో పాటు ప్రజలు, నిర్మాణ రంగ సంస్థలు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలు, నివాస సంఘాలు సమష్టిగా సహకరించాలని ఎండీ అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు.

తాగునీటిని అత్యవసరమైన గృహ, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యంగా వినియోగిస్తూ, ఇతర అనువైన అవసరాలకు నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా శుద్ధి చేసిన నీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. నీటి వృథాను అరికట్టడం, అందుబాటులో ఉన్న జలవనరులను సమర్థంగా వినియోగించడం, ప్రత్యామ్నాయ నీటి వనరులను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో నీటి భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో పాటు జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్, డైరెక్టర్లు నారాయణ, ప్రభు, సీజీఎంలు పద్మజ, సుజాత, క్రెడాయ్ అధ్యక్షులు జయదీప్ రెడ్డి, నరెడ్కో ఉపాధ్యక్షులు అశోక్ స్వామినాథన్, టీబీఎఫ్ ప్రతినిధి ప్రభాకర్ రావులతో పాటు ఇతర అధికారులు, నిర్మాణ రంగ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తార్నాక డివిజన్‌లో బతుకమ్మ పండుగ ఏర్పాట్ల పరిశీలన...!!!

బతుకమ్మ ఆడే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి: మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి...!!!



హైదరాబాద్ అక్టోబర్ 16 జన తెలంగాణ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, ప్రజలు ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని గ్రేటర్ హైదరాబాద్ నగర మాజీ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. దసరా, బతుకమ్మ పండుగల నేపథ్యంలో తార్నాక డివిజన్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీలలో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆమె పర్యటించి, బతుకమ్మ ఆడేందుకు ఏర్పాటు చేసిన ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, వీధి దీపాల ఏర్పాటు తదితర అంశాలను సమీక్షించి, పండుగకు వచ్చే మహిళలు, చిన్నారులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

బతుకమ్మ పండుగ జరిగే ప్రదేశాల్లో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేసి రాత్రి వేళల్లోనూ తగిన వెలుతురు ఉండేలా చూడాలని ఆమె కోరారు. బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పండుగ ఏర్పాట్ల విషయంలో సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక. మహిళలు తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేలా సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలి. పండుగ సమయంలో పారిశుధ్యం, వీధి దీపాలు, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం పండుగలకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహిస్తున్న బతుకమ్మ, దసరా వేడుకలు ప్రజలందరికీ సంతోషాన్ని పంచేలా స్థానికంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆమె కోరారు. పండుగల సందర్భంగా ప్రజలు, అధికారులు పరస్పర సహకారంతో వ్యవహరిస్తూ పరిసరాల పరిశుభ్రతను కాపాడాలని సూచించారు. తార్నాక డివిజన్ పరిధిలోని బస్తీలు, కాలనీలలో పండుగ ఏర్పాట్లను పరిశీలిస్తూ, ప్రజలకు అవసరమైన సదుపాయాల కల్పనపై ఆమె అధికారులతో చర్చించారు.

దసరాకు ఊరెళ్లే ప్రయాణికుల కోసం 7 వేల ప్రత్యేక బస్సులు: టీజీఎస్ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి

జూబ్లీ బస్ స్టేషన్ (జీడీమా) లో ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించిన ఎండీ వై.నాగిరెడ్డి

ఇప్పటివరకు 95 శాతం ప్రత్యేక బస్సులను విజయవంతంగా నడిపిన టీజీఎస్ ఆర్టీసీ

అక్టోబర్ 17, 18,19 తేదీల్లో రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు నడిపేందుకు ఆదేశాలు

పండుగ తర్వాత తిరుగు ప్రయాణానికి కూడా భారీగా ప్రత్యేక సర్వీసులు సిద్ధం : ఎండీ నాగిరెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 16 జన తెలంగాణ



దసరా పండుగను పురస్కరించుకుని సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) 7 వేల ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ వీసీ & ఎండీ వై.నాగిరెడ్డి తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుంచి ఇప్పటివరకు సుమారు 95 శాతం బస్సులను విజయవంతంగా నడిపి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చామని వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ (జీడీమా) ను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు (ఈడీలు) సిహెచ్. వెంకన్న, ఏ.శ్రీధర్‌లతో కలిసి ఎండీ నాగిరెడ్డి స్వయంగా పరిశీలించారు. జెబిఎస్ లో ప్రత్యేక విధులు నిర్వర్తిస్తున్న సికింద్రాబాద్ ఆర్ఎం సుచరిత, కరీంనగర్ ఆర్ఎం రాజు లతో బస్సుల నిర్వహణ, ట్రాఫిక్ కు సంబంధించి సమీక్షించారు. గంటకు పైగా బస్ స్టేషన్‌లో పర్యటించిన ఆయన ప్రయాణికులతో నేరుగా ముచ్చటించి, వారికి కల్పిస్తున్న ఏర్పాట్లు, సౌకర్యాలు మరియు మౌలిక వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్ స్టేషన్‌లో ప్రయాణికుల కోసం చేసిన ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎండీ వై.నాగిరెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 17, 18 తేదీల్లో ప్రయాణికుల రద్దీ చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, రద్దీకి అనుగుణంగా అవసరమైన ప్రాంతాల్లో అదనపు బస్సులను నడపాలని అధికారులను ఆదేశించారు. దసరా ప్రత్యేక బస్సుల నిర్వహణలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పండుగ ముగిసిన అనంతరం తిరిగి నగరాలకు చేరుకునే ప్రయాణికుల కోసం కూడా ఇదే తరహాలో ప్రత్యేక బస్సు సర్వీసులను సిద్ధం చేయాలని ఆదేశించారు.

బస్ స్టేషన్లలో తాగునీరు, విశ్రాంతి వసతులు, పారిశుధ్యం మరియు భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఎండీ నాగిరెడ్డి స్పష్టం చేశారు. ప్రయాణికులు తమ ముందస్తు రిజర్వేషన్లను అధికారిక వెబ్‌సైట్ ఎషష్.స్త్రంతీఎఐబం.అఅ ద్వారా బుక్ చేసుకోవాలని కోరారు. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం మరియు వివరాల కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 లను సంప్రదించాలని సూచించారు. ప్రయాణికులందరూ టీజీఎస్ఆర్టీసీ సేవలనే వినియోగించుకుని సురక్షితంగా, ప్రశాంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని వై.నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

"వన్ డే -- వన్ వార్డ్" కార్యక్రమంలో భాగంగా జన్వాడ, మిర్జాగూడ వార్డుల్లో డిప్యూటీ కమిషనర్ పర్యటన

సైబరాబాద్ అక్టోబర్ 16 జన తెలంగాణ

సర్కిల్--45 డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి శుక్రవారం రోజు జన్వాడ, మిర్జాగూడ వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు మరియు సంబంధిత అధికారులతో మాట్లాడి, ఆయా ప్రాంతాల్లో నెలకొన్న పౌర సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకున్నారు.లి

పర్యటనలో భాగంగా వివిధ ప్రాంతాలను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ గారు స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను డిప్యూటీ కమిషనర్ గారి దృష్టికి తీసుకువచ్చారు.

ప్రధానంగా ప్రజలు తెలియజేసిన సమస్యలు:

1. ఫిరంగి నాలా సమస్య:
ఫిరంగి నాలాలో మురుగు డ్రైనేజీ నీరు ప్రవహించడం వల్ల పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన దుర్వాసనతో పాటు దోమల బెడద అధికంగా ఉందని స్థానికులు తెలిపారు. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

2. జన్వాడ గ్రామంలో డ్రైనేజీ సమస్య:
జన్వాడ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరారు.

3. మంచినీటి సమస్య:
గ్రామంలో మంచినీటి సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

4. వీధి దీపాలు:
పలు ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు.

5. దోమల నివారణ:
గ్రామంలో దోమల బెడద అధికంగా ఉందని, ఫాగింగ్ మరియు యాంటీ లార్వా వంటి అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరారు.

6. సీసీ రోడ్లు:
గ్రామంలోని అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మించాలని



స్థానికులు కోరారు.

7. నాలా ఆక్రమణల నివారణ:
నాలా ప్రాంతాల్లో ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

8. మార్కెట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం:
ప్రస్తుతం గ్రామంలో ఉన్న మార్కెట్‌ను ప్రజలందరికీ సులభంగా అందుబాటులో ఉండే విధంగా గ్రామ శివాజీ చౌక్‌లోని ఖాళీ ప్రదేశానికి మార్చి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు.

9. ఆసుపత్రి ఏర్పాటు:
గ్రామ ప్రజలకు వైద్య సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కోరారు.

10. పారిశుధ్య సిబ్బంది కొరత:
గ్రామంలో పారిశుధ్య కార్మికుల సంఖ్య సరిపోవడం లేదని, పారిశుధ్య నిర్వహణ మెరుగుపడేలా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు.

11. ఆలయ భూముల పరిరక్షణ:
గ్రామంలోని దేవాలయాలకు సంబంధించిన భూములను పరిరక్షించి, వాటికి ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ పెద్దలు కోరారు.

12. ఇంద్రారెడ్డి నగర్, మిర్జాగూడ సమస్యలు:
ఇంద్రారెడ్డి నగర్ మరియు మిర్జాగూడ ప్రాంతాల్లో కూడా డ్రైనేజీ, మంచినీరు, దోమల బెడద, రోడ్లు, వీధి దీపాలు తదితర సమస్యలను ప్రజలు డిప్యూటీ కమిషనర్ గారి దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి ప్రజలు తెలియజేసిన అన్ని సమస్యలను ఓపికగా విని, వాటిని సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, సాంకేతికంగా సాధ్యమైన మేరకు మరియు అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుధ్యం, డ్రైనేజీ, మంచినీరు, వీధి దీపాలు, రహదారులు తదితర సమస్యలను సంబంధిత విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన చర్యలు చేపట్టాలని డిప్యూటీ కమిషనర్ ఆదేశించారు.

వన్ డే -- వన్ వార్డ్" కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటికి వేగవంతమైన పరిష్కారాలు అందించేందుకు నార్సింగి సర్కిల్--45, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి ఏఈ సంతోష్, వార్డ్ ఆఫీసర్ ప్రభాకర్ శానిటేషన్ ఇన్‌చార్జ్ లచ్చిరాం గారు జన్వాడ, మిర్జాగూడ గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

మూడు నెలల్లో రోహిత్ వేముల తెలంగాణ బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలి

అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు
- విద్యార్థుల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యం
- షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు
- న్యాయ, విద్యా, హోంశాఖలు, యూజీసీ భాగస్వామ్యంతో కసరత్తు
సచివాలయంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన క్యాబినెట్ సబ్ కమిటి సమావేశం
సమావేశానికి హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్.



హైదరాబాద్ అక్టోబర్ 16 జన తెలంగాణ

విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థల్లో విద్యార్థుల హక్కులను పరిరక్షిస్తూ, కులం, సామాజిక నేపథ్యం ఆధారంగా వివక్షకు తావులేకుండా సమగ్ర చట్టాన్ని రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత 'రోహిత్ వేముల తెలంగాణ బిల్లు'కు సంబంధించిన ప్రాథమిక ముసాయిదాను మూడు నెలల్లోగా సిద్ధం చేసి సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీ (సీఎస్‌సీ)కి సమర్పించాలని స్పష్టం చేశారు. కమిటీ ఏర్పాటు నుంచి వివిధ భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపుల వరకు ప్రతి దశను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని, ఎలాంటి జాప్యానికి తావివ్వరాదని సూచించారు.

తెలంగాణ సచివాలయంలో శుక్రవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన రోహిత్ వేముల తెలంగాణ బిల్లుపై క్యాబినెట్ సబ్ కమిటీ రెండో సమావేశం జరిగింది. ప్రతిపాదిత బిల్లు రూపకల్పనకు అనుసరించాల్సిన విధానం, కమిటీ కూర్పు, న్యాయపరమైన అంశాలు, వివిధ వర్గాలతో సంప్రదింపుల ప్రక్రియపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. విద్యార్థుల హక్కులకు సమర్థవంతమైన రక్షణ కల్పించేలా చట్టాన్ని రూపొందించేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

'రోహిత్ వేముల చట్ట రూపకల్పన ప్రక్రియకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ (ఎస్‌సీడీడీ) నాయకత్వం వహించాలని సూచించారు. అవసరమైన సంబంధిత శాఖలు, సంస్థలకు కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలని, న్యాయశాఖను భాగస్వామిగా చేర్చాలని స్పష్టం చేశారు. విద్యాశాఖ, హోంశాఖ, యూజీసీ తదితర సంస్థల భాగస్వామ్యంపై పరిశీలన జరపాలని సూచించారు. కమిటీని వీలైనంత త్వరగా ఏర్పాటు చేసి, ముసాయిదా తయారీకి అవసరమైన కార్యాచరణను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు.

రోహిత్ వేముల తెలంగాణ బిల్లు విషయంలో సమాజంలోని వివిధ వర్గాల నుంచి సమగ్ర సంప్రదింపుల ప్రక్రియ చేపట్టాలన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, న్యాయ నిపుణులు, పౌర సమాజ సంస్థలు, విద్యా రంగ నిపుణులు, ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపేందుకు ముందుగా జాబితా రూపొందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉన్నత విద్యాసంస్థల్లో వివక్షకు సంబంధించిన అంశాలు, చట్ట అమలులో ఎదురయ్యే సవాళ్లను పరిగణనలోకి తీసుకొని ముసాయిదా సిద్ధం చేయాలని చెప్పారు. ప్రభుత్వ అధికారులతోపాటు నిపుణుల సంస్థల ప్రతినిధుల సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చని అభిప్రాయపడ్డారు.

ఈ అంశాలపై చర్చించిన అనంతరం న్యాయశాఖను కమిటీలో సభ్య శాఖగా చేర్చాలని, అయితే కమిటీకి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ నాయకత్వం వహించాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అవసరాన్ని బట్టి ఇతర శాఖలు, నిపుణులు, సంబంధిత సంస్థలతో సంప్రదింపులు జరపాలని సూచించారు.

రోహిత్ వేముల తెలంగాణ బిల్లుకు అవసరమైన న్యాయపరమైన, సాంకేతిక అంశాల్లో నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం సహకారం తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. నిబంధనల రూపకల్పనలో సహకరించేందుకు నల్సార్ విశ్వవిద్యాలయం అంగీకరించినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి ఉప ముఖ్యమంత్రికి వివరించారు. విశ్వవిద్యాలయం నైపుణ్యాన్ని వినియోగించుకుంటూ, సంబంధిత శాఖలు, నిపుణుల సూచనలతో సమగ్ర ముసాయిదాను రూపొందించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించడం, వివక్షను నిరోధించడం, విద్యాసంస్థల్లో న్యాయబద్ధమైన వాతావరణాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలకు ప్రతిపాదిత చట్టంలో ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశం అభిప్రాయపడింది. చట్టంలోని నిబంధనలు ఆచరణ సాధ్యంగా ఉండటంతోపాటు, వాటి అమలుకు అవసరమైన వ్యవస్థలపై కూడా స్పష్టత ఉండాలని పేర్కొన్నారు.

మూడు నెలల్లోగా ప్రాథమిక ముసాయిదాను సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీకి సమర్పించి, తదుపరి పరిశీలనకు వీలుగా ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. నిర్దిష్ట గడువులో కసరత్తు పూర్తయ్యేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, విద్యార్థుల హక్కుల పరిరక్షణకు ఉపయోగపడే సమగ్ర చట్టం రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్పెషల్ చీఫ్ సెక్రెటరి సవ్యసాచి ఘోష్, సీనియర్ ఐపీఎస్ అధికారి దేవేంద్ర సింగ్ చౌహాన్, ఐఏఎస్ అధికారులు యోగితా రాణా, విజయేంద్ర బోయి, , న్యాయవాది దిశా వడేకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం

ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం
శాతవాహన యూనివర్సిటీ చౌరస్తాలో ఘనంగా 'రోడ్డు భద్రత వారోత్సవాలు'



కరీంనగర్ అక్టోబర్ 16 జన తెలంగాణ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం 'సేవా సంకల్ప్ అభియాన్' ప్రోగ్రాంలో భాగంగా బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ చౌరస్తాలో 'రోడ్డు భద్రత వారోత్సవాల' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ ప్రోగ్రాంకు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ముఖ్య అతిథులుగా హాజరై, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు భద్రతపై వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని,. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు. "హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, పరిమితికి మించి వేగంతో వెళ్లకుండా ఉండడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని, ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించగలమన్నారు.బైక్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, ఓ బి సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందికట్ల సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఆడిచర్ల రాజు, ఓబీసీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పెరక సురేష్ ,వెస్ట్ జోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి, రాచకొండ కొమురయ్య, గుజ్జ శ్రీనివాస్ , హరీష్,గర్దాస్ సతీష్, వంగల రవి గోపాల్, టంగుటూరు రాజ్ కుమార్, ముత్యాల రవీందర్, నరాల రాజశేఖర్, పొన్నం రాము, కొట్టాల మల్లేష్, శ్రీవర్తి ప్రవీణ్, పనికిరా రమేష్ తదితరులు పాల్గొన్నారు

హైదరాబాద్‌లో హ్యుందాయ్ కార్ల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయండి

సంస్థ యాజమాన్యానికి సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
జహీరాబాద్‌లో రూ.8,528 కోట్లతో గ్లోబల్ ఆర్‌అండ్‌డీ కేంద్రం.. త్వరలోనే భూమిపూజకు సిద్ధం.. పెండింగ్ అనుమతులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
తెలంగాణలో తయారీ రంగానికి అన్ని విధాలా సహకరిస్తాం: సీఎం



హైదరాబాద్, అక్టోబర్ 16:జన తెలంగాణ

తెలంగాణను కార్ల తయారీకి అనువైన ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో హ్యుందాయ్ కార్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ఆ సంస్థ యాజమాన్యాన్ని కోరారు.

రాష్ట్రంలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జహీరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న హ్యుందాయ్ గ్లోబల్ ఆర్‌అండ్‌డీ కేంద్రానికి సంబంధించిన పెండింగ్ అనుమతులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం బోధి పెవిలియన్‌లో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ (నవీ×ఙు) మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యూన్ చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, జహీరాబాద్‌లో ప్రతిపాదిత ప్రాజెక్టు పురోగతిపై చర్చించారు.

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫాక్చరింగ్ జోన్ (చీ×వ్గీ)లో రూ.8,528 కోట్ల పెట్టుబడితో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ఇంటిగ్రేటెడ్ గ్లోబల్ ఆర్‌అండ్‌డీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. 678 ఎకరాల్లో విడతలవారీగా అభివృద్ధి చేయనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తం 4,276 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

ప్రాజెక్టు పురోగతిని హ్యుందాయ్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. రాబోయే కొద్ది నెలల్లోనే ఆర్ అండ్ డీ కేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి... అవసరమైన అనుమతుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

హ్యుందాయ్ సంస్థకు హైదరాబాద్‌తో రెండు దశాబ్దాల అనుబంధం ఉంది. హైటెక్ సిటీలోని కేంద్రం అధునాతన వాహన ఇంజినీరింగ్‌కు మద్దతునిస్తూ కీలక ఆర్‌అండ్‌డీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ సామర్థ్యాలను మరింత విస్తరించేలా జహీరాబాద్‌లో గ్లోబల్ ఆర్‌అండ్‌డీ, మెగా టెస్టింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రం ద్వారా వాహనాల రూపకల్పన, పరీక్షలు, పనితీరు, ధ్రువీకరణ, నాణ్యతా ప్రమాణాల పరిశీలనతోపాటు ఇంజినీరింగ్ ప్రక్రియలను మరింత మెరుగుపరిచేందుకు అవకాశం కలగనుంది. హ్యుందాయ్ అధునాతన సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుంది.

దేశంలో తెలంగాణ భౌగోళికంగా మధ్యలో ఉందని, హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు కలిగిన నగరమని ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలోని ఆరు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలతో పోలిస్తే హైదరాబాద్ సురక్షితమైన, జీవించడానికి అనుకూలమైన కాస్మోపాలిటన్ నగరంగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. కార్ల తయారీ పరిశ్రమకు అవసరమైన రవాణా, మౌలిక సదుపాయాలు తెలంగాణలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. రహదారులు, రైలు మార్గాలు, విమానాశ్రయాలతోపాటు భవిష్యత్తులో ఓడరేవులకు హైస్పీడ్ కనెక్టివిటీ కల్పించే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక మొబిలిటీ క్లస్టర్ల అభివృద్ధితో వాహన తయారీ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. పెరి-అర్బన్ రీజియన్ (గ్రాఖ=ఙు) వంటి ప్రణాళికల ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక విస్తరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, తయారీ రంగంలో పెట్టుబడులకు తెలంగాణ అనువైన వేదికగా నిలుస్తుందని సీఎం వివరించారు.

తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో 2024 ప్రపంచ ఆర్థిక వేదిక (ఔఙుఖీ) సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం హ్యుందాయ్ ప్రతినిధులతో చర్చలు జరిపింది. అనంతరం 2025 జూన్‌లో హ్యుందాయ్ ఆర్‌అండ్‌డీ కేంద్రం ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ప్రపంచ స్థాయి సౌకర్యాలతో భారీ శాటిలైట్ నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సీఎం హ్యుందాయ్ ప్రతినిధి బృందానికి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను తెలియజేస్తూ, రాబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026కు హాజరుకావాలని సంస్థ యాజమాన్యాన్ని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను అంతర్జాతీయ సాంకేతిక, అధునాతన ఇంజినీరింగ్ కేంద్రంగా మరింత బలోపేతం చేయాలన్న హ్యుందాయ్ లక్ష్యం తెలంగాణ రైజింగ్--2047 విజన్‌కు అనుగుణంగా ఉందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యూన్ చో తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రస్థానంలో తమ సంస్థ భాగస్వామిగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్-ఆఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై పోలీసుల దాడి ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన న్యాయవాది నక్క ప్రమోద్

కరీంనగర్ అక్టోబర్ 16 జన తెలంగాణ

కరీంనగర్‌లో జర్నలిస్టులు పోతూరి శేఖర్ , సంపత్‌లపై పోలీసుల వేధింపులు, దాడి, కులం పేరుతో అవమానించారనే ఆరోపణలపై జాతీయ షెడ్యూల్డ్ కాస్ట్స్ కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు న్యాయవాది నక్క ప్రమోద్ తెలిపారు.

ఈ ఘటనపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణ కల్పించాలని ఫిర్యాదులో కోరినట్లు పేర్కొన్నారు. ఘటనకు సంబంధించిన వైద్య నివేదికలు, ఇతర ఆధారాలను పరిశీలించి నిజానిజాలు వెలికితీయాలని కమిషన్‌ను విజ్ఞప్తి చేసినట్లు న్యాయవాది నక్క ప్రమోద్ తెలిపారు.

ప్రసాద్ ల్యాబ్స్‌లో 'పండుగ సాయన్న' ఆడియో ఆవిష్కరణ

పండుగ సాయన్న చరిత్రను, పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

హైదరాబాద్ అక్టోబర్ 16 జన తెలంగాణ



హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించిన 'పండుగ సాయన్న' ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొని పండుగ సాయన్న ఆడియోను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పండుగ సాయన్న చరిత్రను, ఆయన ధైర్యసాహసాలను, పోరాట పటిమను, ప్రజల కోసం చేసిన సేవలను భావితరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు పేర్కొన్నారు. పండుగ సాయన్న జీవిత విశేషాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఆయన స్ఫూర్తిని యువతకు అందించాలని ఆకాంక్షించారు.

తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగిన పండుగ సాయన్న వీరగాథను విస్తృతంగా ప్రచారం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పండుగ సాయన్న విగ్రహ కమిటీ సభ్యులు, ముదిరాజ్ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన బార్ల లక్కి డ్రాలు..

క్యూర్ పరిధిలోని బార్ల లక్కి డ్రాను కమిషనర్ చేతుల మీదుగా 14 లైసెన్సీల ఎంపిక,
జిల్లాల్లోని 27 బార్ల లక్కి డ్రా ప్రకియ కలెక్టర్ల చేతుల మీదుగా నిర్వహించిన డ్రా ప్రక్రియ ప్రశాంతం ముగిసింది.
41 బార్లకు శుక్రవారం జరిగిన లక్కి డ్రా ఆఫ్ లాట్స్ ప్రకియ ప్రశాంతంగా ముగిసింది.





హైదరాబాద్ అక్టోబర్ 16 జన తెలంగాణ

క్యూర్ పరిధిలో గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి డిప్యూటి కమిషనర్ల పరిధిలోని 14 బార్లకు 4251. కార్పొరేషన్, కార్పొరేషన్, మునిసిపాలిటీ ల్లోని 27 బార్లకు 4519 దరఖాస్తులు వచ్చాయి.క్యూర్ పరిధిలోని 14 బార్లకు ది అడ్రస్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ హల్‌లో లక్కి డ్రా ప్రకియను నిర్వహించారు.14 బార్లకు సంబంధించిన లక్కి డ్రా ఆఫ్ లాట్స్‌ను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ చేతుల మీదుగా నిర్వహించారు. కన్వెన్షన్ హల్‌కు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు దరాఖాస్తులు బారులుగా వచ్చాయి. 4251 మంది దరఖాస్తులకు కేటాయించిన సీట్లలో కూర్చున్నారు. అందరి సమక్షంలో దరఖాస్తుదారులకు కేటాయించిన నెంబర్ల పరిశీలిన కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం అందరి ముందు నెంబర్ల కాయిన్స్ ను ఒకె బాక్స్‌లో వేశారు. నెంబర్ల డబ్బాను సికింద్రాబాద్ ఈఎస్ జీవన్ కిరణ్ గట్టిగా ఊపిన అనంతరం కమిషనర్ మరోమ ఆరు డబ్బాలోపల చేయి పెట్టి మరోమారో కలిపి ఒక టోకెన్ తీసి అడిషనల్ కమిషనర్ సయ్యద్ యాషిన్ ఖురేషి చేతిలో పెట్టారు. నెంబరును మైక్‌లో ప్రకటించడం తోపాటు సీన్‌పై డీస్‌ప్లె చేశారు. ఇలా 14 మార్లు లక్కి డ్రా ద్వారా బార్ లైసెన్సీలను ఎంపిక ప్రక్రియను ప్రశాతంగా పూర్తి చేశారు.లక్కి డ్రాలో గెలుపొందిన లైసెన్సీని ఎక్సైజ్ సిబ్బంది తీసుక వచ్చి వారికి బారు అనుమతి పత్రాలను అందించారు.ఇదే తీరులో కార్పోరేషన్, మునిసిపాలిటీల్లోని 27 బార్లకు 4519 దరఖాస్తులు వచ్చాయి. భద్రాద్రి కొత్తగూడెంలో ఆశ్వరావ్‌పేట ఖమ్మంలోని కల్లూరు, మహబూబ్‌నగర్‌లోని మక్తల్, దేవరఖద్ర, మద్దూరు, మహబూబ్‌నగర్, సంగారెడ్డిలో గడ్డపోతారం, గుమ్మిడాల, కోహిర్, నిజామాబాద్‌లోని బోధన:,కామారెడ్డిలో బిచ్చికుండ, ఫ్యూచర్ సిటీలో చెవెళ్ల , మొహిన్‌బాద్ వికారాబాద్, కొండల్, పరిగి, వరంగల్ రూరల్‌లో నర్సంపేట్ , జనగాంలో స్టేషన్ గన్‌పూర్, మహబూబ్‌బాద్ కే సముద్రం, జయశంకర్ భూపాల్‌పల్లి ములుగు జిల్లాల్లోని బార్లకు సంబంధించిన బార్లకు సంబంధించిన డ్రా ఆఫ్ లాట్స్‌ను ఆయా కలెక్టర్లు తీశారు. క్యూర్ పరిధిలో గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి డిప్యూటి కమిషనర్ల పరిధిలోని 14 బార్లకు 4251. కార్పొరేషన్, మునిసిపాలిటీల్లోని 27 బార్లకు 4519 దరఖాస్తులు వచ్చాయి.బార్ల లక్కి డ్రాలు ప్రశాంతంగా ముగియడంతో ఎక్సైజ్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. డ్రా ఆఫ్ లాట్స్‌ను ప్రశాంతంగా జరుగడానికి సహకరించిన దరఖాస్తులకు, కష్టపడిన ఎక్సైజ్ సిబ్బందికి కమిషనర్ అభినందనలు తెలిపారు.కమిషనర్ వెంట అడిషనల్ కమిషనర్ సయ్యద్ యాషిన్ ఖురేషి, సైబరాబాద్, గ్రేటర్ హైదరాబాద్, మల్కాజిగిరి డిప్యూటి కమిషనర్లు జె.హరికిషన్, ఏ. శ్రీనివాసరెడ్డి , పి.ప్రణవీ, ఇతర అభికారులు ఉన్నారు.

సద్దుల బతుకమ్మ వేడుకలకు గవర్నర్‌కు ఆహ్వానం

హైదరాబాద్ అక్టోబర్ 16 జన తెలంగాణ



హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై అక్టోబర్ 18న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఘనంగా నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా కోరుతూ.. పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేడు లోక్ భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

గవర్నర్ ను కలిసిన వారిలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ వాణిప్రసాద్, ఇతర అధికారులు ఉన్నారు

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబర్ 17, 2026

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 20,003 మెగావాట్లకు చేరి సరికొత్త రికార్డు

పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా.. పొదుపుగా వినియోగించుకోవాలని సీఎండీ విజ్ఞప్తి

హైదరాబాద్ । అక్టోబర్ 16, జన తెలంగాణ

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, రికార్డు స్థాయి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు విద్యుత్ సంస్థలు చర్యలు చేపడుతున్నాయి. వ్యవసాయం, గృహావసరాలు, వాణిజ్య సంస్థలు, ఐటీ, పారిశ్రామిక రంగాల్లో పెరుగుతున్న విద్యుత్ వినియోగంతో రాష్ట్రంలో డిమాండ్ సరికొత్త గరిష్ఠ స్థాయిలకు చేరుతోంది.

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2026 అక్టోబర్ 15న ఉదయం 10:29 గంటలకు రాష్ట్రవ్యాప్త గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 20,003 మెగావాట్లకు చేరింది.

గత ఆర్థిక సంవత్సరం 2025--26లో నమోదైన గరిష్ఠ డిమాండ్ 18,548 మెగావాట్లు కాగా, తాజా రికార్డు దానికంటే 1,455 మెగావాట్లు అధికం. అదే రోజున రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ వినియోగం 334.54 మిలియన్ యూనిట్లకు (వీఖ) చేరింది.

అక్టోబర్ 1 నుంచి 15వ తేదీ వరకు రాష్ట్ర సగటు గరిష్ఠ డిమాండ్ 19,289 మెగావాట్లుగా, సగటు రోజువారీ విద్యుత్ వినియోగం 321.34 మిలియన్ యూనిట్లుగా నమోదైంది.

ఎ+స్రాణజూ పరిధిలోనూ రికార్డు స్థాయి విద్యుత్ వినియోగం

ఎ+స్రాణజూ పరిధిలో అక్టోబర్ 15న 12,281 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదవగా, రోజువారీ విద్యుత్ వినియోగం 228.14 మిలియన్ యూనిట్లకు చేరింది. గత సంవత్సరం నమోదైన గరిష్ఠ రోజువారీ వినియోగం 222.34 వీఖతో పోలిస్తే ఇది 5.80 వీఖ అధికం.

ఇక ఎ+స్రాణజూ పరిధిలో సెప్టెంబర్ 30న సాయంత్రం 4:16 గంటలకు 12,299 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం గరిష్ఠ డిమాండ్ 11,318 మెగావాట్లతో పోలిస్తే ప్రస్తుత గరిష్ఠ డిమాండ్ గణనీయంగా పెరిగింది.

పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా సంస్థ చర్యలు చేపడుతోంది.

+నవీజ పరిధిలోనూ పెరుగుతున్న విద్యుత్ అవసరాలు

నగరంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా +నవీజ పరిధిలో అక్టోబర్ 15న సాయంత్రం 6:19 గంటలకు 4,220 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదైంది. అక్టోబర్ 9న రోజువారీ విద్యుత్ వినియోగం 88.22 మిలియన్ యూనిట్లకు చేరింది. గత సంవత్సరం అక్టోబర్‌లో నమోదైన గరిష్ఠ డిమాండ్ 3,552 మెగావాట్లతో పోలిస్తే



ఈసారి డిమాండ్ గణనీయంగా పెరిగింది.

నగరంలో గృహావసరాలు, వాణిజ్య కార్యకలాపాలు, ఐటీ సంస్థలు, పారిశ్రామిక అవసరాలతో పాటు అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోత కారణంగా శీతలీకరణ పరికరాల వినియోగం పెరగడం కూడా విద్యుత్ డిమాండ్ పెరుగుదలకు కారణమవుతోంది.

విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలి: సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్

ఈ సందర్భంగా ఎ+స్రాణజూ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో వ్యవసాయ రంగం, గృహావసరాలు, వాణిజ్య, ఐటీ, పారిశ్రామిక రంగాల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వ్యవసాయ అవసరాలు, ముఖ్యంగా భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో బోర్లపై ఆధారపడటం, మోటార్ల వినియోగం పెరగడం వల్ల విద్యుత్ డిమాండ్‌పై అదనపు ఒత్తిడి ఏర్పడుతోందని పేర్కొన్నారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యుత్‌ను సమకూర్చుకునేందుకు కొనుగోలు, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు తదితర చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

విద్యుత్‌ను అవసరమైన మేరకే వినియోగిస్తూ, వృథాను నివారించాలని సీఎండీ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సూచనల మేరకు నీటిని కూడా పొదుపుగా వినియోగించాలని కోరారు. భూగర్భ జలాలు అడుగంటుతున్న పరిస్థితుల్లో నీటి సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలని, అవసరం లేనప్పుడు విద్యుత్ పరికరాలను ఆపివేయడం, విద్యుత్‌ను సమర్థవంతంగా వినియోగించే పద్ధతులను పాటించడం ద్వారా డిమాండ్‌పై ఒత్తిడిని తగ్గించవచ్చని సూచించారు.

ఎ+స్రాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ, వ్యవసాయ విద్యుత్ సరఫరాను పర్యవేక్షిస్తున్నారు. రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, సత్వర పరిష్కారం చూపించేందుకు గత వారం రోజులుగా అధికారులు ప్రతిరోజూ ఉదయం నుంచే 'పొలం బాట' కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తున్నారు.

విద్యుత్ సరఫరా -- భూగర్భ జలాలు -- పంటల పరిస్థితిపై సమన్వయ పర్యవేక్షణ

గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పరిస్థితులతో పాటు భూగర్భ జలమట్టాలు, బోర్లలో నీటి లభ్యత, మోటార్ల పనితీరు, పంటల పరిస్థితులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, వ్యవసాయ మోటార్లు, సర్వీస్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించిన సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు.

రైతులకు సాగునీటి అవసరాల సమయంలో విద్యుత్ సరఫరా పరంగా ఇబ్బందులు కలగకుండా సంబంధిత సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ, సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయ విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, రైతులకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

రైతులకు అండగా విద్యుత్ శాఖ

వ్యవసాయ రంగానికి విద్యుత్ ఎంతో కీలకమైన నేపథ్యంలో, రైతుల సమస్యలను కార్యాలయాలకే పరిమితం చేయకుండా నేరుగా పొలాల వద్దకు వెళ్లి తెలుసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. భూగర్భ జలాల పరిస్థితి, పంటల సాగు అవసరాలు, పెరుగుతున్న వ్యవసాయ విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు అవసరమైన సహకారం అందిస్తున్నారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలు, విద్యుత్ లైన్లలో లోపాలు, తక్కువ వోల్టేజీ సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

వ్యవసాయ విద్యుత్ పరికరాల పనితీరును పర్యవేక్షిస్తూ, సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై తక్షణమే స్పందించి, సాగు పనులకు ఆటంకాలు కలగకుండా సంబంధిత సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తున్నారు

రికార్డు స్థాయి విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా నిర్వహించడంలో ఇంజినీర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతర పర్యవేక్షణ, సమన్వయం, అంకితభావం కీలకమని పేర్కొంటూ, విద్యుత్ సరఫరా నిర్వహణలో కృషి చేస్తున్న సిబ్బందిని సీఎండీ అభినందించారు.

కరువుపై ముందస్తు చర్యలు చేపట్టటంలో ముఖ్యమంత్రి అట్టర్ ఫ్లాప్

ప్రెస్ మీట్ పెట్టి తాను ఏం చేయలేనని చేతులెత్తేశారులి
రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతోనే ఈ దుస్థితి
రైతు కూలీలకు ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వడంతో పాటు ఇన్సూరెన్స్ చేయించాలి
రాష్ట్రం కరువులో ఉంటే సీఎం యాదాద్రి పవర్ ప్లాంట్ ను ప్రైవేటీకరించే ప్రయత్నం చేస్తున్నడు
పవర్ మ్యాక్స్ కంపెనీతో ఉన్న ఒప్పందం ఏమిటో బయట పెట్టాలి
తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ అక్టోబర్ 16 జన తెలంగాణ

కరువు వస్తుందనే ముందే హెచ్చరించినా ముందస్తు చర్యలు చేపట్టడంలో సీఎం రేవంత్ రెడ్డి అట్టర్ ఫ్లాప్ అయ్యారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. శుక్రవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది జనవరి నుంచే ఎల్ నినో ఎఫెక్ట్ తో తీవ్రమైన కరువు వచ్చే ప్రమాదముందని హెచ్చరించినా కనీస చర్యలు చేపట్టలేదన్నారు. దొంగలు పడిన ఆరు నెలలకు అన్నట్లుగా ఇప్పుడొచ్చి రైతులు త్యాగాలు చేయాలని నీతులు వల్లించడం సిగ్గుచేటు అన్నారు. కరువు విషయంలో తాను ఏమీ చేయలేనని సీఎం రేవంత్ రెడ్డి నిస్సహాయతను వ్యక్తం చేస్తూ చేతులెత్తేశారని మండిపడ్డారు. పాలకుడికి దూరదృష్టి ఉండాలని.. సీఎంలో అది లోపించిందని అన్నారు. పరిస్థితి మొత్తం చేయి దాటి పోయిన తర్వాత వచ్చి రైతులు త్యాగాలు చేయాలని మాట్లాడటం దారుణమన్నారు. ఆగస్టు నెలలో 28 శాతం లోటు వర్షపాతం నమోదు అయ్యిందని.. అప్పుడే అలర్ట్ అయి ఉంటే పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. పక్క రాష్ట్రాలు కరువు మండలాలను ప్రకటించి కేంద్రానికే ఇప్పటికే నివేదిక పంపాయని గుర్తు చేశారు. మన సీఎం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించి ఇప్పుడు నింపాదిగా రివ్యూలు అంటూ కాలం వెళ్లదీసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం, ముఖ్యమంత్రి ముందే మేల్కొని ముందస్తుగా చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తప్పేవన్నారు. మన ముఖ్యమంత్రికి ప్రజల మీద శ్రద్ధ, సమస్యల మీద ఫోకస్ లేదని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు అవుతుందని.. ఇప్పటి వరకు పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేయలేదని, మేడిగడ్డ బ్యారేజ్ ను కూడా రిపేర్ చేయలేదని అన్నారు. వాటిని పూర్తి చేసి ఉంటే ఇవ్వాళ రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు ఖర్చు చేసినా ప్రాజెక్టులు పూర్తి కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 26 వేల కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఒక్క ఎకరానికి కూడా కొత్తగా నీళ్లు ఇవ్వలేదన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ రిపేర్లు చేసుకోవడానికి ఇదే సరైన సమయమని.. వచ్చే వర్షాకాలంలోగా ఆ పనులు పూర్తి గోదావరి నీళ్లను వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. ఇంకా ఎన్నాళ్లు గత ప్రభుత్వాన్ని తిడుతూ టైమ్ చేస్తారని ప్రశ్నించారు. తిట్టుడు బంద్ చేసి కట్టుడు షురూ చేయాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఏడాదికి కృష్ణా నీళ్ల ఒప్పందం కుదుర్చుకుంటే ఆ వంకతో తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ తీసే విధంగా ఏపీకి కృష్ణా నీటి ధారాదత్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు బిడ్డ అయి ఉండి కనీసం భీమా, నెట్టంపాడు ప్రాజెక్ట్ లను కూడా పూర్తి చేయకపోవటం అన్యాయమన్నారు. బీఆర్ఎస్ తప్పులను ఎత్తి చూపి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అవే తప్పులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రానికి శాపంగా సీఎం అనుభవ లేమి

సీఎం రేవంత్ రెడ్డి అనుభవలేమి రాష్ట్రానికి శాపంగా మారిందని మండిపడ్డారు. నీళ్ల విషయంలో, కరువును



ఎదుర్కొనే విషయంలో సీఎం ఏమాత్రం ముందు చూపుతో వ్యవహరించలేదన్నారు. రైతులను త్యాగాలు చేయాలంటున్న ముఖ్యమంత్రి వారికి పరిహారం ఏం ఇస్తారో మాత్రం చెప్పడం లేదన్నారు. పంట నష్టపోయిన వారికి ఎకరానికి రూ.10 వేలు ఇస్తామని లీకులు ఇస్తున్నారే తప్ప ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయడం లేదన్నారు. యాసంగిలో పంటలు సాగు చేయకపోతే రైతు కూలీలు ఆగమయ్యే పరిస్థితి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కూలీలే కాదు, రైతులు సైతం పనులు లేక పట్టణాలకు వలస వెళ్లే పరిస్థితి ఉందని.. పట్టణాల్లో సరైన ఉపాధి అవకాశాలు లేవన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వడంతో పాటు వారి కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు ఏమైనా అయితే వారి కుటుంబాలకు ఆగమావుతాయని అన్నారు. స్థానికంగా ఉపాధి లేక జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలానికి చెందిన 20 మంది కూలీలు పనికోసం కర్ణాటకకు వెళ్తుండగా ప్రమాదం జరిగి ఇద్దరు చనిపోయారని చెప్పారు. వారి కుటుంబాలకు ఆధారం లేకుండా పోయిందన్నారు. ఉపాధి హామీ పథకంలో రైతు కూలీలకు పని కల్పిస్తామని చెప్తున్నప్పటికీ కేంద్రంతో మాట్లాడకుండా అది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఉపాధి హామీలో పని దినాలు పెంచడం కోసం ఇప్పుడు కమిటీ వేస్తే ఎప్పుడు కేంద్రానికి నివేదిక ఇస్తారని.. వాళ్లు ఎప్పుడు ఆమోదిస్తారని ప్రశ్నించారు.

యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కుట్ర

రాష్ట్రం ఇంత సంక్షోభం ఉంటే సీఎం తన కుటుంబానికి సంపదను దోచేపెట్టే పనిలో ఉన్నారని కవిత మండిపడ్డారు. యాదాద్రి పవర్ ప్లాంట్ లో కొన్ని కాంపొనెంట్లను ప్రైవేటీకరించి దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. పవర్ మ్యాక్స్ అనే కంపెనీతో ముఖ్యమంత్రికి ఉన్న సంబంధాన్ని బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కరెంట్ విషయంలో ప్రభుత్వానికి అధికారం ఉండాలని గతంలో మాట్లాడిన సీఎం.. ఇప్పుడు ప్రైవేటీకరణకు ఎందుకు ప్రయత్నిస్తున్నారని ప్రశ్నించారు. రైతులకు నీళ్లు, కరెంట్ ఇవ్వగలిగే పరిస్థితి ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదని.. ఈ విషయాన్ని రైతులు గమనించాలని కోరారు. రాష్ట్రంలో కరెంట్ సంక్షోభం ఉంటుందని ముందే గ్రహించి తాము ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉన్నామని గుర్తు చేశారు. సర్ ప్లస్ కరెంట్ ఉన్న రాష్ట్రాలతో ముందే ఒప్పందం కుదుర్చుకొని ఉంటే కరెంట్ సమస్య వచ్చేది కాదన్నారు. అదుక్కుంటారో, కొనుక్కుంటారో గానీ నవంబర్ నెలాఖరు వరకు రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. లేదంటే బోర్లపై ఆధారపడిన రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కరెంట్ కష్టాలను అధిగమించేందుకు అవసరమైతే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కలుస్తామని.. ఢిల్లీకి వెళ్లి కేంద్రం పెద్దలతో మాట్లాడతామని చెప్పారు.

హైదరాబాద్ నీటి కష్టాలకు కాంగ్రెస్సే కారణం

హైదరాబాద్ లో నీటి కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని కవిత చెప్పారు. ఎల్ నినో ఎఫెక్ట్ తో పాటు నగరంలో పెద్ద ఎత్తున చెరువులు కబ్జా చేయటంతో నీళ్ల కష్టాలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 8 వేల చెరువులు మాయం చేశారని చెప్పారు. దీంతో నగరంలో భూగర్భ జలాలు అడుగంటాయని తెలిపారు. చెరువులను కాపాడాల్సిన హైడ్రా ఏం చేస్తుందని నిలదీశారు. కరువు బారిన పడిన రాష్ట్రాన్ని వదిలేసి తన కుటుంబానికి దోచి పెట్టేందుకు ముఖ్యమంత్రి రోజు అన్నదమ్ములతో మీటింగ్ పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ దోపిడీకి కేటాయించిన సమయంలో కొంత రాష్ట్ర ప్రజల కోసం కేటాయించి ఉంటే ఈ కష్టాలు వచ్చేవి కావన్నారు.

అఖిలపక్షం ఇప్పుడు గుర్తొచ్చిందా?

కరువును ఎదుర్కొనే విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముఖ్యమంత్రి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని కవిత అన్నారు. కరువు విషయంలో అఖిలపక్ష మీటింగ్ పెడతామని అంటున్నారని కానీ దానితో ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నించారు. ఈ పని ముందే చేయాల్సిందని అన్నారు. బీసీ బిల్లు విషయంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లలేదని నిలదీశారు. అవసరమైన విషయాల్లో సైలెంట్ గా ఉండి ఇప్పుడు తాను చేసిన తప్పుకు అందరినీ భాగస్వాములు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడు అఖిలపక్షం గుర్తొచ్చిందా అంటూ మండిపడ్డారు. కవులు, కళాకారులు, ప్రతిపక్షాలు, సినిమా స్టార్లను కరువు విషయంలో ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరుతున్నారని.. కానీ గతంలో వారిని ఇబ్బంది పెట్టిన సంగతి ఏమిటని ప్రశ్నించారు. కష్ట కాలంలో రైతులకు తాము అండగా ఉంటామని, వారికి తమ తరఫున చేయగలిగిన సాయం చేస్తారని చెప్పారు. అదే సమయంలో ఈ ప్రభుత్వం చేతగాని తనం కారణంగా వచ్చిన కరువు ముప్పును కూడా ప్రజలకు వివరిస్తామన్నారు.

సొంత మనుషులపై ఉడుకు నీళ్లు పోసే నైజం కేటీఆర్ ది

విదేశీ బొగ్గు కొనుగోలు ఒప్పందాలపై విచారణ పేరుతో ప్రతిమ శ్రీనివాస్ రావు కు వ్యతిరేకంగా కేటీఆర్ లేఖ రాయడంపై కవిత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఉద్యమకాలంలో బీఆర్ఎస్ కు పూర్తి అండగా ఉన్న శ్రీనివాస్ రావుపై విచారణ కోరడం అంటే నమ్మినోళ్లను నట్టేట ముంచడమేనన్నారు. సాయం చేసిన వాళ్లను, కుల బంధువులను ఇబ్బంది పెట్టడం.. ఇంటి మనిషినైనా తనను కిరాయి మనుషులతో తిట్టించే నైజం కేటీఆర్ ది అని మండిపడ్డారు. తెలిసి చేశాడో తెలియక చేశాడో గానీ లేఖ రాయడం ఆయన అజ్ఞానాన్ని తెలియజేస్తుందన్నారు. తెలియక చేసి ఉంటే ఆయనకు ఏమీ తెలియదని తాను చెప్పే మాటలు నిజమని.. తెలిసి చేసి ఉంటే అదే కేటీఆర్ నైజమని అన్నారు. సొంత మనుషులపై ఉడుకు నీళ్లు పోసే వ్యక్తి కేటీఆర్ అన్నారు. ప్రతిమ శ్రీనివాస్ ను సీఎం ఎందుకు కాపాడుతున్నాడని ప్రశ్నించారు. తప్పు చేస్తే ఎవరినైనా శిక్షించాలని కానీ సాయం చేసిన వాళ్లపైనే విచారణ కోరుతూ లేఖలు రాయడమే కేటీఆర్ వ్యక్తిత్వమన్నారు. సింగరేణి కార్మికుల కష్టాలేవి కేటీఆర్ కు తెలియదన్నారు. సింగరేణిలో బీఆర్ఎస్ సభ పెట్టి బల ప్రదర్శన చేయడానికి ప్రయత్నించారు తప్ప కార్మికుల కష్టాలను కనీసం ప్రస్తావించలేదన్నారు. తమ పోరాటాలతోనే ప్రభుత్వం దిగి వచ్చి సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహిస్తుందని గుర్తు చేశారు. కార్మికుల కోసం పనిచేస్తున్న హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ కూటమే సింగరేణి ఎన్నికల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్

కూకట్‌పల్లి అక్టోబర్ 16 జన తెలంగాణ



నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.భరత్ నగర్ కాలనీలో నాగిరెడ్డి గారి ఆహ్వానం మేరకు, మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్డులో తూము మనోజ్ గారి ఆహ్వానం మేరకు, బాలాజీ నగర్‌లో కృష్ణ రాజ్‌పుత్ గారి ఆహ్వానం మేరకు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికత, ఐకమత్యానికి ప్రతీకలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భక్తులు, మహిళా నాయకురాళ్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరులో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 రోడ్‌షో... పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు ఒకే విలువ ఆధారిత గొలుసులో రెండు భాగాలు
మంత్రి శ్రీధర్ బాబు.

హైదరాబాద్ అక్టోబర్ 16 జన తెలంగాణ

కర్ణాటక పరిశ్రమలను తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానం డిసెంబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాద్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్. అని తెలిపారు భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ.తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం.. 2034 నాటికి లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థ. అని 2047 నాటికి 3 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యం.

ఏరోస్పేస్, లైఫ్ సైన్సెస్, సెమీకండక్టర్లు, టెక్స్‌టైల్స్ రంగాల్లో భాగస్వామ్యాలకు ప్రతిపాదన. అని పేర్కొన్నారు

గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



హైదరాబాద్ అక్టోబర్ 16 జన తెలంగాణ

గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేయాలని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. పార్టీలో వ్యక్తిగత విభేదాలు ఉన్నా వాటిని పక్కనపెట్టి గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు.

గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా ఎన్నికైన ఉమన్నగారి భాస్కర్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైస్ చైర్మన్ నరసింహతో పాటు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించేలా పార్టీ నాయకత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా పార్టీ ముందుకు సాగుతోందని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి పార్టీ శ్రేణులకు సూచించారు. ఆరు గ్యారంటీల అమలుతో ప్రజలకు లబ్ధి చేకూరుతోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం వంటి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించడం, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటు ద్వారా విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ పథకాల గురించి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గ్రామంలో ప్రచారం చేయాలని సూచించారు.

గత పదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో బీఆర్ఎస్ విఫలమైందని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి వంటి హామీలను నెరవేర్చలేదని అన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన పాలకులు వ్యక్తిగతంగా ఆస్తులు పెంచుకోవడంపై దృష్టి పెట్టారని అన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలు, విభేదాలు కుటుంబాల్లో ఉన్నట్లుగానే పార్టీలోనూ ఉంటాయని, అయితే పార్టీ ప్రయోజనాల విషయంలో అందరూ ఒక్కటిగా నిలవాలని అన్నారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తూ గజ్వేల్‌లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

కార్మికశాఖలో 200 కోట్ల కుంభకోణం,

హైదరాబాద్ అక్టోబర్ 16 జన తెలంగాణ

కార్మికశాఖలో 200 కోట్ల కుంభకోణం, మరో వెయ్యి కోట్ల కుంభకోణానికి ప్లాన్.

అక్రమంగా ట్రయల్ బ్లెజర్ దళారి సంస్థకు 346 కోట్లు.

రేవంత్ రెడ్డిపై వెంటనే క్రిమినల్ కేసులు పెట్టాలనీ డిమాండ్ చేశారు

కార్మికుల సమక్షంలో టి అంజయ్య కార్మిక సంక్షేమ భవన్ లో జరిగిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ..

కార్మిక శాఖలో పేద ప్రజలకు చెందిన భీమా సొమ్ము రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు దోచుకుంటున్నారు.

కేంద్ర ప్రభుత్వం కార్మికుల భీమా పథకం కింద కేవలం రూ. 436 ప్రీమియం వసూలు చేస్తే, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా ప్రజల నుండి ఒక్కొక్కరి పేరు మీద 1666 ప్రీమియం వసూలు చేస్తున్నారన్నారు

436 బదులు 1666 ఎందుకు వసూలు చేస్తున్నారు?

కార్మిక శాఖలో ఉండే సంక్షేమ బోర్డును పక్కన పెట్టి దళారి సంస్థలకు భీమా చెల్లింపుల బాధ్యతలు అప్పగించారు.

పంజాబ్,కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ఇలా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు సంక్షేమ బోర్డు ద్వారానే భీమా చెల్లిస్తున్నారనీ

కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ట్రయల్ బ్లెజర్ అనే దళారి సంస్థకు అప్పగించింది.

తెలంగాణలో మొత్తం 15 లక్షల మంది కార్మికులు ఉన్నారు.

ఇందులో ప్రతి ఏడాది 7 వేల మంది మరణిస్తే.అందులో 700 మంది ప్రమాదవశాత్తు జరిగే మరణాల కింద ఉండగా, మిగిలిన మరణాలు సహజంగా జరుగుతున్నాయన్నారు

ఈ బాధితులందరికీ భీమా చెల్లింపులకు కేవలం 216 కోట్లు అవసరమైతే, ప్రభుత్వం మాత్రం దళారీ కంపెనీకి ఏటా 346 కోట్లు చెల్లిస్తున్నది. అంటే సుమారు 130 కోట్లు అదనంగా చెల్లిస్తున్నదనీ

గతంలో కేసిఆర్ ఎలాంటి అవినీతి లేకుండా కార్మికులకు పారదర్శకంగా భీమా అమలు చేస్తే. అని

రేవంత్ రెడ్డి వచ్చాక ప్రమాద బీమా 10 లక్షలు, సహజ మరణాల భీమా 2 లక్షలు ఇస్తామని పెంచారు.

ఇపుడు ప్రమాద మరణాల భీమా బాధ్యత హెచ్.డి.ఎఫ్.సి కా అప్పగించి,క్రెడిట్ యాక్సెస్ లైఫ్ కంపెనీకి అప్పగించారనీ ఆరోపించారు

క్రెడిట్ యాక్సెస్ లైఫ్ కంపెనీ 2023 లో స్థాయించారు. కంపెనీ టర్నోవర్ కేవలం 200 కోట్లు అయితే , ప్రభుత్వం ఆ కంపెనీకి 246 కోట్లు పంపారు.

కార్మికులు కట్టే ప్రీమియం నుండి కూడా అధికంగా 1200



వసూలు చేస్తున్నారు. ఈ సొమ్ము ఎవరి ఖాతాలోకి పోతుందనీ ట్రయల్ బ్లెజర్ అనే కంపెనీకి గతంలో బోనాంజ అనే పేరుండేది. గతంలో ఆ కంపెనీ ఏం చేసిందో తెలుసుకోకుండానే ఆ సంస్థకు భీమా చెల్లింపుల బాధ్యత అప్పగించింది.

త్వరలో ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం కూడా ఈ కంపెనీల చేతికి అప్పగించి, పెద్ద కుంభకోణానికి ప్రణాళిక వేశారు. ఇది మరో 1000 కోటల కుంభకోణానికి పక్కా ప్లాన్. అని వెల్లడించారు

ఇందిరమ్మ కుటుంబ భీమా చెల్లింపుల బాధ్యత రేవంత్ రెడ్డి అల్లుడికి అప్పజెప్పుతారనే ప్రచారం కూడా జరుగుతుంది. కాబట్టి దీనిపై కూడా సమగ్ర విచారణ జరపాలనీ డిమాండ్ చేశారు

పెద్దపల్లి లో ట్రయల్ బ్లెజర్ సంస్థకు సంబంధించిన వ్యక్తి 10 లక్షల భీమా చెల్లింపులు కావాలంటే లక్ష రూపాయలు ఇవ్వాలని లంచం అడుగుతున్నాడు.

అతని పేరు రమేష్.

ఇతని లాగే 33 జిల్లాల్లో 33 మంది బ్రోకర్లు ఉన్నారు.

ప్రతి భీమా చెల్లింపుకు లక్ష రూపాయల లంచం తీసుకుంటున్నారు.

కార్మిక సంక్షేమ భవన్ ప్రధాన కార్యాలయంలో వెంకట్ రెడిఢ అనే అధికారి మితిమీరిన అక్రమ చెల్లింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అతనిపై చర్యలు తీసుకోవాలనీ

సంక్షేమ భవన్ లోని మొదటి అంతస్తులో మొత్తం ట్రయల్ బ్లెజర్ కంపెనీ బ్రోకర్లే ఉంటున్నారు.

కార్మిక శాఖ ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తున్నారనీ ధ్వజమెత్తారు

ఈ అక్రమ లావాదేవీల్లో ప్రభుత్వ అధికారులకు కూడా వాటా ఉంది.అందుకే దీనిపై పూర్తి స్థాయి విచారణ జరపాలి.

రేవంత్ రెడ్డి కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే ఈ అవినీతికి సుగమమైంది.



రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి కుంభకోణానికి సూత్రధారుడు. అని వెల్లడించారు

ఆయన బోర్డు సభ్యుడు కాకపోయినా,ఎలాంటి అధికారి కాకపోయినా ఆయన చెప్పిన కంపెనీకే అవకాశం ఇచ్చారనీ దీనిపై సమగ్ర విచారణ జరగాలి.

కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ దీనికి పూర్తి బాధ్యత వహించాలి. మంత్రికి కూడా ఇందులో వాటా ఉన్నట్టే. అని ఆరోపించారు

కేవలం ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకోవడం కాదు, బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలి. పెద్దపల్లి లో ఉండే అధికారులకు మరియు సంక్షేమ భవన్ లో ఉండే వెంకట్ రెడ్డి అనే అధికారికి మధ్య సంబంధం ఏంటో తేల్చాలి.

దేశంలో ఎక్కడా లేని విధంగా, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి తర్వాత తెలంగాణలో ఫేక్ ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారు.

ఎఫ్ఐఆర్ ల ఆధారంగా భీమా చెల్లింపులు చేశారు.

ఫేక్ డెత్ సర్టిఫికెట్లు సృష్టించారు. బతికున్నవారిని చనిపోయినట్లుగా చూపి సొమ్మును కాజేశారనీ

పెద్దపల్లి జిల్లాలో ట్రయల్ బ్లెజర్ కంపెనీ ప్రతినిధి రమేష్ తన కుటుంబంలో ముగ్గురు చనిపోయారని ఫేక్ పత్రాలు సృష్టించి భీమా చెల్లింపులు జరిపారు.

అసలు ట్రయల్ బ్లెజర్ కంపెనీకి చెల్లింపుల బాధ్యత ఎవరు ఇచ్చారు, దాని వెనుక ఎవరున్నారో తేల్చాలి. దానిపై సంతకం చేసిన నోట్ ఫైల్ బహిర్గత పరచాలనీ చెప్పారు

కార్మికశాఖలో ఇంత భారీ కుంభకోణాలు జరుగుతున్నా పోలీసులు,ప్రభుత్వ అధికారులు ఒక్కరి మీద కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు.

ఇప్పటికైనా పాత్ర దారులు,సూత్రధారులు అందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

ముందుగా రేవంత్ రెడ్డి మీద క్రిమినల్ కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు

ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడిన కలెక్టర్ చిత్రా మిశ్రా

ఐడీఓసీలో ఘనంగా ఉద్యోగుల బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక

ఉద్యోగుల మధ్య ఐక్యత, ఆత్మీయతను పెంపొందించే వేడుకలు..

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ అక్టోబర్ 16 జన తెలంగాణ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కరీంనగర్‌లోని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో శుక్రవారం రాత్రి ఉద్యోగుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారినిలతో, ఉద్యోగినులతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. తెలంగాణ జానపద గీతాలు, సన్నాయి, డోలు వాయిద్యాల నడుమ ఐడీఓసీ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.

కరీంనగర్ జిల్లా ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో, ఎంప్లాయీస్ జేఏసీ భాగస్వామ్య సంఘాల నాయకులు, ఉద్యోగుల సహకారంతో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపిండి వితరణ చేపట్టారు. బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాదని, మహిళల ఐక్యతకు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఇలాంటి సాంస్కృతిక వేడుకలు ఉద్యోగుల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు రూపొందించిన బతుకమ్మలను కలెక్టర్ పరిశీలించి, ఎంపిక చేసిన బతుకమ్మల నిర్వాహకులకు బహుమతులు అందజేశారు. వేడుకల్లో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొనగా, ఉద్యోగ సంఘాల నాయకులు కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, ఆర్డీవోలు షర్మిల, జలకుమారి జిల్లాస్థాయి అధికారులు, ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, టీఎన్జీవోల సంఘం కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి అరవింద్ రెడ్డి, రెవెన్యూ సర్వీస్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్, నేరెళ్ల కిషన్, మహిళా నాయకులు శారద, సునీత, సరిత, సూర్య, శైలజ, టీఎన్జీవోల సంఘం రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, ప్రభాకర్ రెడ్డి, రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, మామిడి రమేష్, పోలా కిషన్, అజ్గర్ అలీ, శంకర్, పెన్షనర్ల సంఘం నాయకుడు పెండ్యాల కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు టీజీఎస్ ఆర్టీసీ శుభవార్త : నగరంలోని ప్రముఖ అమ్మవారి ఆలయాల దర్శనానికి ప్రత్యేక బస్సులు

హైదరాబాద్ అక్టోబర్ 16 జన తెలంగాణ

నగరంలోని ప్రముఖ అమ్మవారి ఆలయాలను దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ (గ్రేటర్ హైదరాబాద్ జోన్) ప్రత్యేక 'టెంపుల్స్ దర్శన్ టూర్' బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి గుడి, సికింద్రాబాద్ బాట మహంకాళి ఆలయం, బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాల దర్శనార్థం ఈ ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి తెలిపారు. ఈనెల 17,18,19,20 తేదీల్లో నాలుగు రోజులపాటు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉండనున్నాయి.

భక్తులందరూ ఈ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

బస్సు సర్వీసుల వివరాలు :

ఈ ప్రత్యేక దర్శన్ టూర్స్ రెండు ప్రధాన మార్గాల నుండి వేర్వేరు ట్రిప్పులలో ప్రారంభమవుతాయి.

రూట్ 1: రాణిగంజ్ డిపో -- సికింద్రాబాద్ మీదుగా

రాణిగంజ్ డిపో నుండి ప్రారంభం: ఉదయం 6:50 , 7:50 , 8:50

సికింద్రాబాద్ స్టేషన్: ఉదయం 7:00 , 8:00 ,9:00

బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్: ఉదయం 7:25 నుండి 7:30

పెద్దమ్మ తల్లి టెంపుల్ (జూబ్లీహిల్స్): ఉదయం 8:00 నుండి 8:15

చార్మినార్ భాగ్యలక్ష్మి టెంపుల్: ఉదయం 9:05 నుండి 9:10

బాట - మహంకాళి టెంపుల్ (సికింద్రాబాద్): ఉదయం 9:50 నుండి 9:55

సికింద్రాబాద్ స్టేషన్: ఉదయం 10:10 నుండి 10:15

బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్ (2వ రౌండ్): ఉదయం 10:40 నుండి 10:45

పెద్దమ్మ తల్లి టెంపుల్ (2వ రౌండ్): ఉదయం 11:15 నుండి 11:20

చార్మినార్ భాగ్యలక్ష్మి టెంపుల్ (2వ రౌండ్): మధ్యాహ్నం 12:10 నుండి 12:25

బాట - మహంకాళి టెంపుల్ (2వ రౌండ్): మధ్యాహ్నం 1:15 నుండి 1:20

సికింద్రాబాద్ స్టేషన్: మధ్యాహ్నం 1:35 నుండి 1:40

బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్ (3వ రౌండ్): మధ్యాహ్నం 2:05 నుండి 2:10

పెద్దమ్మ తల్లి టెంపుల్ (3వ రౌండ్): మధ్యాహ్నం 2:40 నుండి 2:45

చార్మినార్ భాగ్యలక్ష్మి టెంపుల్ (3వ రౌండ్): సాయంత్రం 3:45 నుండి 4:00

బాట మహంకాళి టెంపుల్ (3వ రౌండ్): సాయంత్రం 4:40 నుండి 4:45

సికింద్రాబాద్ స్టేషన్ చేరుకొను సమయం: సాయంత్రం 5:00 , 6:00 , 7:00

రాణిగంజ్ డిపో చేరుకొను సమయం: సాయంత్రం 5:10 , 6:10 ,7:10.

రూట్ 2: కాచిగూడ (ఖజ+) డిపో -- అష్టల్‌గంజ్ మీదుగా

కాచిగూడ డిపో నుండి ప్రారంభం: ఉదయం 7:20, 8:20 , 9:20.

అష్టల్‌గంజ్: ఉదయం 7:30 , 8:30 , 9:30

చార్మినార్ భాగ్యలక్ష్మి టెంపుల్: ఉదయం 7:40 నుండి 7:45

పెద్దమ్మ తల్లి టెంపుల్ (జూబ్లీహిల్స్): ఉదయం 8:35 నుండి 8:40

బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్: ఉదయం 9:10 నుండి 9:25

బాట - మహంకాళి టెంపుల్ (సికింద్రాబాద్): ఉదయం 9:55 నుండి 10:00

సికింద్రాబాద్ స్టేషన్: ఉదయం 10:15 నుండి 10:20

అష్టల్‌గంజ్: ఉదయం 10:55 నుండి 11:00

చార్మినార్ భాగ్యలక్ష్మి టెంపుల్ (2వ రౌండ్): ఉదయం 11:10 నుండి 11:15

పెద్దమ్మ తల్లి టెంపుల్ (2వ రౌండ్): మధ్యాహ్నం 12:05 నుండి 12:10

బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్ (2వ రౌండ్): మధ్యాహ్నం 12:40 నుండి 12:55

బాట మహంకాళి టెంపుల్ (2వ రౌండ్): మధ్యాహ్నం 1:25 నుండి 1:30

సికింద్రాబాద్ స్టేషన్: మధ్యాహ్నం 1:45 నుండి 1:50

అష్టల్‌గంజ్: మధ్యాహ్నం 2:25 నుండి 2:30

చార్మినార్ భాగ్యలక్ష్మి టెంపుల్ (3వ రౌండ్): మధ్యాహ్నం 2:40 నుండి 2:45

పెద్దమ్మ తల్లి టెంపుల్ (3వ రౌండ్): సాయంత్రం 3:35 నుండి 3:50

బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్ (3వ రౌండ్): సాయంత్రం 4:20 నుండి 4:25

బాట మహంకాళి టెంపుల్ (3వ రౌండ్): సాయంత్రం 4:55 నుండి 5:00

సికింద్రాబాద్ స్టేషన్: సాయంత్రం 5:15 నుండి 5:20

అష్టల్‌గంజ్: సాయంత్రం 5:55 నుండి 6:05

కాచిగూడ డిపో చేరుకొను సమయం: సాయంత్రం 6:05, 3:35 , 4:35.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విషయమై మద్దతు కోరాం

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ అక్టోబర్ 16 జన తెలంగాణ

సీపీఎం నాయకులతో సమావేశం కావడం జరిగిందనీ

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విషయమై మద్దతు కోరాం అని పేర్కొన్నారు

దేశంలో ఉన్నటువంటి ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి పార్టీలన్నీ కూడా సీపీఐ, సీపీఎం ఇతర పార్టీలు కలిసికట్టుగా బీ×= మీద ఉద్యమం చేసుకునేటువంటి తీరు గురించి చర్చించుకోవడం జరిగిందనీ తెలిపారు

రాష్ట్రీయంగా సీపీఎం, సీపీఐ మద్దతుతో నడుస్తున్న తరుణంలో, వచ్చే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించారు ,

సీపీఎం నాయకులు కూడా దీనికి సానుకూలంగా స్పందించి, నేడు జరిగే సమావేశంలో దీనిపై చర్చించి సానుకూలంగా స్పందిస్తామని చెప్పారు

జూబ్లీహిల్స్‌లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంపై సమావేశం

జూబ్లీహిల్స్ అక్టోబర్ 16 జన తెలంగాణ

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గారి సూచనల మేరకు, రహమత్ నగర్, కార్మిక నగర్ డివిజన్లలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంపై ఈరోజు సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయా బస్తీలకు చెందిన నాయకులకు గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు ప్రక్రియపై పలు సూచనలు, సలహాలు అందించడం జరిగింది. ప్రతి బస్తీలో డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన గ్రాడ్యుయేట్లను గుర్తించి, వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా చొరవ తీసుకోవాలని బస్తీ నాయకులకు సూచించడం జరిగింది. అనీ పేర్కొన్నారు

ఓటర్ నమోదు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో, అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్‌కు అవగాహన కల్పిస్తూ, నమోదు ప్రక్రియను మరింత ముమ్మరం చేయాలని నాయకులను కోరడం జరిగింది. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు కావాలి --- ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలన్నారు

ఎల్లారెడ్డిగూడలో దుర్గామాత అమ్మవార్లను దర్శించుకున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ అక్టోబర్ 16 జన తెలంగాణ



నియోజకవర్గంలోని ఎల్లారెడ్డిగూడలో వివిధ దుర్గామాత అమ్మవార్ల ఆలయాలను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ గారు దర్శించుకుని, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ నగరపాలక సంస్థలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

పూల పండగలో బతుకమ్మ ఆడుతూ... సందడి చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ దంపతులు శ్వేత ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ ఐపిఎస్ హరిప్రసాద్.

బతుకమ్మ పాటలు, నృత్యాలతో మార్మోగిన నగరపాలక సంస్థ ప్రాంగణం.

కరీంనగర్ అక్టోబర్ 16 జన తెలంగాణ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శుక్రవారం నగరపాలక సంస్థ మహిళ ఉద్యోగులు రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, బతుకమ్మ పాటలు, మహిళా కార్పొరేటర్లు, అధికారులు ఉద్యోగుల కోలాటాల నృత్యాలతో నగరపాలక సంస్థ ప్రాంగణం పండగ శోభను సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా సాగినా బతుకమ్మ సంబరాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆయన సతీమణి శ్వేత దేశాయ్, ట్రైనీ ఐపిఎస్ హరిప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నగరపాలక సంస్థ కార్పొరేటర్లు, మహిళా కార్పొరేటర్లు, మహిళ ఉద్యోగ సిబ్బంది, అధికారులతో కలిసి మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్,



ఆయన సతీమణి శ్వేత దేశాయ్, ట్రైనీ ఐపిఎస్ హరిప్రసాద్ బతుకమ్మల చుట్టు చేరి సాంప్రదాయ బద్దంగా బతుకమ్మ పాటలకు ఆడుతూ... నృత్యాలు చేస్తూ.. సందడి చేశారు. పాలకవర్గ సభ్యులు... ఉద్యోగులు ఒకే వేదిక పై కలిసి బతుకమ్మ సంబరాల వేడుకలు చేయడం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. మహిళ ఉద్యోగులు తీరోక్క పూలతో ఎంతో కళాత్మకంగా పేర్చిన నగరపాలక సంస్థ బతుకమ్మ అందరిని ఆకట్టుకుంది.

ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... పర్యావరణం తో ముడిపడి ఉన్న తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయమైన బతుకమ్మ పండగ అన్నారు. రంగు రంగుల పూలను పేర్చి... పూలను ఆరాదించే గొప్ప పండగ బతుకమ్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని కాపాడుతూ... బావి తరాలకు వాటి గొప్పతనాన్ని తెలియజేయడంలో ఇటువంటి బతుకమ్మ సంబరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ సంబరాలు మహిళ కార్పొరేటర్లు, అధికారులు, ఉద్యోగ సిబ్బందిలో పరస్పర ఆత్మీయత ఐక్యతను ఆనందోత్సవాలను నింపాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలను విజయవంతం చేశారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబర్ 17, 2026

అగర్తలాకు తొలిసారిగా 'కాందా ఎక్స్‌ప్రెస్'

440 మెట్రిక్ టన్నుల ఉల్లితో ఈ నెల 18 నాటికి చేరుకునే అవకాశం

ఈశాన్య రాష్ట్రాలకు ఇప్పటికే 2,800 మెట్రిక్ టన్నులకు పైగా నిల్వ ఉల్లి సరఫరా

పండుగల వేళ ఉల్లిపాయల లభ్యతను పెంచి, ప్రజలకు అందుబాటు ధరల్లో అందించేందుకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ చర్యలు విస్తరించింది. ధరల స్థిరీకరణ నిధి (పీఎస్ఎఫ్) కింద నిర్వహిస్తున్న బఫర్ నిల్వల నుంచి సుమారు 440 మెట్రిక్ టన్నుల ఉల్లితో తొలి 'కాందా ఎక్స్‌ప్రెస్' త్రిపుర రాజధాని అగర్తలాకు ఈ నెల 18 నాటికి చేరుకోనుంది.ఇప్పటికే కాందా ఎక్స్‌ప్రెస్ ద్వారా అసోంకు ఉల్లిని తరలించిన కేంద్రం, తాజాగా అగర్తలాకు రైలు రవాణాను విస్తరించింది. ఈ సరఫరాతో త్రిపురలోని ఎనిమిది జిల్లాల్లో ఏడు జిల్లాలకు ప్రయోజనం కలగనుంది. ధలై, దక్షిణ త్రిపుర, ఖోవై, ఉనకోటి, పశ్చిమ త్రిపుర, గోమతి, సిపాహిజాలా జిల్లాల్లో మార్కెట్ సరఫరాను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఈశాన్య ప్రాంతానికి ఇప్పటివరకు రెండు కాందా ఎక్స్‌ప్రెస్ రైలు రేక్‌ల ద్వారా వరుసగా 840, 452 మెట్రిక్ టన్నుల ఉల్లిని సరఫరా చేశారు. మరో 44 ట్రక్కుల ద్వారా 1,513.46 మెట్రిక్ టన్నులు తరలించారు. మొత్తంగా 2,805.46 మెట్రిక్ టన్నుల బఫర్ ఉల్లి ఈ ప్రాంతానికి అందింది. అసోం, త్రిపుర, నాగాలాండ్‌లోని కామరూప్, గువాహటి, గోమతి, దిమాపూర్, సిపాహిజాలా, కోహిమా, నియులాండ్, చుమౌకెడిమా తదితర ప్రాంతాలకు సరఫరా చేపట్టారు.తాజా ఖరీఫ్ ఉల్లి మార్కెట్లకు రావడం పెరుగుతుండటంతో ప్రధాన మండీల్లో ధరలు తగ్గుముఖం పట్టాయి. సెప్టెంబర్‌లో గరిష్ఠంగా క్వింటాలుకు సుమారు రూ.3,600గా ఉన్న అఖిల భారత సగటు మండీ ధర అక్టోబర్‌లో సుమారు రూ.3,300కు తగ్గింది. అవసరానికి అనుగుణంగా బఫర్ నిల్వలను విడుదల చేయడం మార్కెట్‌లో లభ్యతను పెంచి, చిల్లర ధరలను నియంత్రించేందుకు దోహదపడుతోందని వినియోగదారుల వ్యవహారాల శాఖ తెలిపింది.గత రెండు వారాల్లో దేశవ్యాప్తంగా 211 నగరాల్లో ఉల్లి చిల్లర ధరలు కిలోకు రూ.1 నుంచి రూ.13 వరకు తగ్గినట్లు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు అసోం, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ తగ్గుదల నమోదైంది. అసోంలోని సుమారు 12 కేంద్రాల్లో కిలోకు రూ.1 నుంచి రూ.8 వరకు ధరలు తగ్గాయి.అసోం సగటు చిల్లర ధరకు, జాతీయ సగటు ధరకు మధ్య వ్యత్యాసం కూడా గణనీయంగా తగ్గింది. రెండేళ్ల క్రితం అసోంలో కిలో ఉల్లి సగటు ధర రూ.61.96 కాగా, జాతీయ సగటు రూ.54.13గా ఉండేది. అప్పట్లో రూ.7.83గా ఉన్న వ్యత్యాసం ప్రస్తుతం రూ.1.23కు పరిమితమైంది. ప్రస్తుతం అసోంలో సగటు ధర కిలోకు రూ.54.30 కాగా, జాతీయ సగటు రూ.53.07గా నమోదైంది.దేశవ్యాప్తంగా ఉల్లి ధరలు, మార్కెట్‌కు వచ్చే సరుకు, సరఫరా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. మార్కెట్ అవసరాలు, ధరల ధోరణులకు అనుగుణంగా బఫర్ నిల్వల నుంచి మరిన్ని విడుదలలు చేపట్టి, అధిక ధరల హెచ్చుతగ్గులను అరికట్టేందుకు చర్యలు కొనసాగిస్తామని పేర్కొంది.

హైదరాబాద్‌లో హ్యుందాయ్ కార్ల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయండి

సంస్థ యాజమాన్యానికి సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

జహీరాబాద్‌లో రూ.8,528 కోట్లతో గ్లోబల్ ఆర్‌అండ్‌డీ కేంద్రం.. త్వరలోనే భూమిపూజకు సిద్ధం..

పెండింగ్ అనుమతులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

తెలంగాణలో తయారీ రంగానికి అన్ని విధాలా సహకరిస్తాం: సీఎం



తెలంగాణను కార్ల తయారీకి అనువైన ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో హ్యుందాయ్ కార్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ఆ సంస్థ యాజమాన్యాన్ని కోరారు. రాష్ట్రంలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జహీరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న హ్యుందాయ్ గ్లోబల్ ఆర్‌అండ్‌డీ కేంద్రానికి సంబంధించిన పెండింగ్ అనుమతులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం బోధి పెవిలియన్‌లో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ (ఎవీ×జు) మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యూన్ చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, జహీరాబాద్‌లో ప్రతిపాదిత ప్రాజెక్టు పురోగతిపై చర్చించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫాక్చరింగ్ జోన్ (వీ×వ్గీ)లో రూ.8,528 కోట్ల పెట్టుబడితో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ఇంటిగ్రేటెడ్ గ్లోబల్ ఆర్‌అండ్‌డీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. 678 ఎకరాల్లో విడతలవారీగా అభివృద్ధి చేయనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తం 4,276 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ప్రాజెక్టు పురోగతిని హ్యుందాయ్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. రాబోయే కొద్ది నెలల్లోనే ఆర్ అండ్ డీ కేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి... అవసరమైన అనుమతుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హ్యుందాయ్ సంస్థకు హైదరాబాద్‌తో రెండు దశాబ్దాల అనుబంధం ఉంది. హైటెక్ సిటీలోని కేంద్రం అధునాతన వాహన ఇంజినీరింగ్‌కు మద్దతునిస్తూ కీలక ఆర్‌అండ్‌డీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ సామర్థ్యాలను మరింత విస్తరించేలా జహీరాబాద్‌లో గ్లోబల్ ఆర్‌అండ్‌డీ, మెగా టెస్టింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రం ద్వారా వాహనాల రూపకల్పన, పరీక్షలు, పనితీరు, ధ్రువీకరణ, నాణ్యతా ప్రమాణాల పరిశీలనతోపాటు ఇంజినీరింగ్ ప్రక్రియలను మరింత మెరుగుపరిచేందుకు అవకాశం కలగనుంది. హ్యుందాయ్ అధునాతన సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుంది. దేశంలో తెలంగాణ భౌగోళికంగా మధ్యలో ఉందని, హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు కలిగిన నగరమని ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలోని ఆరు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలతో పోలిస్తే హైదరాబాద్ సురక్షితమైన, జీవించడానికి అనుకూలమైన కాస్మోపాలిటన్ నగరంగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. కార్ల తయారీ పరిశ్రమకు అవసరమైన రవాణా, మౌలిక సదుపాయాలు తెలంగాణలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. రహదారులు, రైలు మార్గాలు, విమానాశ్రయాలతోపాటు భవిష్యత్తులో ఓడరేవులకు హైస్పీడ్ కనెక్టివిటీ కల్పించే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక మొబిలిటీ క్లస్టర్ల అభివృద్ధితో వాహన తయారీ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. పెరి-అర్బన్ రీజియన్ (గ్రాఖ=జు) వంటి ప్రణాళికల ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక విస్తరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, తయారీ రంగంలో పెట్టుబడులకు తెలంగాణ అనువైన వేదికగా నిలుస్తుందని సీఎం వివరించారు. తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో 2024 ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ) సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం హ్యుందాయ్ ప్రతినిధులతో చర్చలు జరిపింది. అనంతరం 2025 జూన్‌లో హ్యుందాయ్ ఆర్‌అండ్‌డీ కేంద్రం ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ప్రపంచ స్థాయి సౌకర్యాలతో భారీ శాటిలైట్ నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సీఎం హ్యుందాయ్ ప్రతినిధి బృందానికి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను తెలియజేస్తూ, రాబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026కు హాజరుకావాలని సంస్థ యాజమాన్యాన్ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను అంతర్జాతీయ సాంకేతిక, అధునాతన ఇంజినీరింగ్ కేంద్రంగా మరింత బలోపేతం చేయాలన్న హ్యుందాయ్ లక్ష్యం తెలంగాణ రైజింగ్--2047 విజన్‌కు అనుగుణంగా ఉందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యూన్ చో తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రస్థానంలో తమ సంస్థ భాగస్వామిగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్-ఆఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఉమ్మడి నల్లగొండకు ఎల్‌నినో ముప్పు!

డిసెంబర్ చివరి నాటికి ప్రభావం తీవ్రమయ్యే అవకాశం

తాగునీరు, సాగు, విద్యుత్, పశుగ్రాసంపై ముందస్తు ప్రణాళికలకు సూచనలు

నల్లగొండ జిల్లాలో 34 శాతం తక్కువ వర్షపాతంపై ఆందోళన



ఎల్‌నినో ప్రభావంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తాగునీరు, వ్యవసాయం, విద్యుత్, పశుగ్రాసం సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి పరిస్థితులు తీవ్రతరమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రానున్న నాలుగైదు నెలల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సూక్ష్మస్థాయి ప్రణాళికలు రూపొందించాలని సమీక్షలో ఆదేశించారు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షలో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. నల్లగొండ జిల్లాలో 34 శాతం తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలి

రానున్న నాలుగైదు నెలల్లో తాగునీటి కష్టాలు రాకుండా గ్రామాలవారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భూగర్భ జలాల సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించేలా చూడాలని పేర్కొన్నారు.

రబీలో ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యం

నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రబీలో వరికి బదులు ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలపై రైతులకు అవగాహన కల్పించి, నీటి లభ్యతకు అనుగుణంగా సాగు ప్రణాళికలు రూపొందించేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయడంతోపాటు పశుగ్రాసం కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సమీక్షలో స్పష్టం చేశారు.

ఈసీఆర్ఎఫ్ పనులు భేష్.. నిర్మాణం బాగుంది!

క్షేత్రస్థాయి పరీక్షల అనంతరం అంతర్జాతీయ నిపుణుల ప్రశంసలు

మట్టి తేమ, గట్టిదనంపై సంతృప్తి.. షీప్ ఫుట్ రోలర్‌తో పరిశీలన

అక్టోబర్ 16: "ఇట్స్ వెరీ గుడ్.. గోయింగ్ ఆన్ వెరీ వెల్" (చాలా బాగుంది.. పనులు చక్కగా సాగుతున్నాయి).. పోలవరం ప్రాజెక్టులో కీలకమైన ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంతర్జాతీయ నిపుణుల వ్యాఖ్యలివి. డ్యామ్‌లోని గ్యాప్-2 ప్రాంతంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన పరీక్షల్లో మట్టి తేమ శాతం, గట్టిదనాన్ని పరిశీలించిన నిపుణులు.. ఇప్పటివరకు జరిగిన పనులపై పూర్తి స్థాయి సంతృప్తి వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా ప్రాజెక్టులో వివిధ నిర్మాణ పనులను పరిశీలిస్తూ, సమీక్షల్లో పాల్గొంటున్న అంతర్జాతీయ నిపుణులు రిచర్డ్ డొనెల్లీ, గ్లాస్‌ఫ్రాంకో డి సిక్కో, సీన్ హించ్‌బెర్గర్, డేవిడ్ పాల్ శుక్రవారం ఉదయం 9 గంటలకు ఈసీఆర్ఎఫ్ నిర్మాణ ప్రాంతానికి చేరుకున్నారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) సీఈవో సంజీవ్ పోహ్రా, సభ్య కార్యదర్శి ఎం. రఘురాం తదితరులతో కలిసి ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు క్షేత్రస్థాయి పరీక్షలు నిర్వహించారు.

మట్టి నాణ్యతపై ప్రత్యేక పరీక్షలు

ఈసీఆర్ఎఫ్ డ్యామ్‌లో ఇప్పటివరకు చేపట్టిన మట్టి, రాయి, ఇసుక పనుల పురోగతిని జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) ప్రతినిధులు నిపుణులకు వివరించారు. ప్రధానంగా మట్టి తేమ శాతం, కుదింపు తర్వాత దాని గట్టిదనం ఏ మేరకు ఉందన్న అంశాలపై నిపుణులు దృష్టి సారించారు. వారి సూచనల మేరకు నిర్మాణ సంస్థ సిబ్బంది రెండు ప్రాంతాల్లో నిర్దేశిత కొలతలతో పెద్ద గుంతలు (పిట్స్) తవ్వారు. వాటిలోకి దిగిన నిపుణులు మట్టిని స్వయంగా పరిశీలించారు. పీపీఏ సీఈవో సంజీవ్ పోహ్రా సైతం పలుగు, పార పట్టుకుని మట్టిని తవ్వి పరీక్షల్లో పాల్గొన్నారు. పరిశీలనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను నిపుణులు స్వయంగా నమోదు చేసుకున్నారు. నిర్దేశించిన మేరకు మట్టిలో తేమ శాతం ఉండటంతోపాటు, అవసరమైన గట్టిదనం కూడా ఉన్నట్లు పరీక్షల్లో గుర్తించారు. దీంతో ఇప్పటివరకు చేపట్టిన మట్టి పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూ "ఇట్స్ వెరీ గుడ్.. గోయింగ్ ఆన్ వెరీ వెల్" అంటూ ప్రశంసించారు.

షీప్ ఫుట్ రోలర్‌తో మరోసారి పరీక్షలు

ఈసీఆర్ఎఫ్ నిర్మాణ ప్రాంతంలో షీప్ ఫుట్ రోలర్‌ను తిప్పించి మట్టి ఏ మేరకు గట్టిపడుతోందో నిపుణులు పరిశీలించారు. గొర్రె పాదాల ఆకారంలో ఉండే రోలర్ తో మట్టిని కుదించే ప్రక్రియను గమనించారు. పరీక్షల కోసం తవ్విన గుంతలను తిరిగి మట్టితో పూడ్చాలని సూచించారు. వాటిని పూడ్చిన అనంతరం షీప్ ఫుట్ రోలర్‌తో కుదింపు ప్రక్రియ చేపట్టి, మట్టి గట్టిదనాన్ని మరోసారి పరీక్షించనున్నట్లు తెలిసింది.

ఈ పర్యటనలో పీపీఏ ఉప సంచాలకుడు ఏ. ప్రవీణ్, చీఫ్ ఇంజినీర్ ఎం. రమేష్‌కుమార్, సహాయ సంచాలకుడు సీహెచ్ సంజీవ్, రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ కె. నరసింహమూర్తి, చీఫ్ ఇంజినీర్ కె. శేషుబాబు, ఎస్ఈలు పి. రామచంద్రరావు, డి. తిరుమలరావు, ఈఈలు డి. శ్రీనివాస్, ప్రేమ్‌చంద్, కె. బాలకృష్ణమూర్తి, ఎంఈఐఎల్ జనరల్ మేనేజర్ ఏవీ గంగాధర్‌కుమార్, డీజీఎం మురళి పమ్మి, కోఆర్డినేటర్ ఠాగూర్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

బల్గేరియాకు తమిళనాడు సేంద్రియ తాటి బెల్లం

తొలిసారిగా 1.755 మెట్రిక్ టన్నుల బెల్లం పొడి ఎగుమతికి అపెడా సహకారం

భారత సంప్రదాయ తాటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో అవకాశాలను విస్తరించే దిశగా మరో ముందడుగు పడింది. తమిళనాడులోని ఈరోడ్ జిల్లా గోబిచెట్టిపాళయం నుంచి బల్గేరియాలోని వార్నాకు తొలిసారిగా 1.755 మెట్రిక్ టన్నుల సేంద్రియ తాటి బెల్లం పొడి ఎగుమతికి శ్రీకారం చుట్టారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని వ్యవసాయ, శుద్ధి చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి సంస్థ (అపెడా) సహకారంతో అక్టోబర్ 15న ఈ సరుకును జెండా ఊపి ప్రారంభించారు.జాతీయ సేంద్రియ ఉత్పత్తుల కార్యక్రమం (ఎన్‌పీఓపీ), యూరోపియన్ యూనియన్ ప్రమాణాలకు అనుగుణంగా ధ్రువీకరణ పొందిన ఈ తాటి బెల్లం పొడిని ఈరోడ్‌కు చెందిన వెల్‌బీయింగ్ ఫుడ్స్ తయారు చేసింది. చెన్నైకి చెందిన చెట్టి ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఎగుమతి చేస్తున్నారు. చెన్నై నౌకాశ్రయం మీదుగా సముద్ర మార్గంలో సరుకు బల్గేరియాకు చేరనుంది. అక్కడి సో లైఫ్ లిమిటెడ్ దిగుమతి, పంపిణీ బాధ్యతలు చేపట్టింది.తమిళనాడు సంప్రదాయ తాటి ఉత్పత్తులకు విదేశీ మార్కెట్ అనుసంధానం కల్పించడంతోపాటు సేంద్రియ సాగులో ఉన్న రైతులకు కొత్త అవకాశాలు సృష్టించడం ఈ కార్యక్రమం లక్ష్యం. దీని పరిధిలో 137 ఎకరాల్లో సేంద్రియ సాగు జరుగుతోంది. దేశీయ మార్కెట్‌తో పోలిస్తే రైతులకు సుమారు 15 నుంచి 22 శాతం, తయారీదారుకు 17 శాతం అధిక ధర లభించే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. ఎగుమతి ఆధారిత విలువ గొలుసును బలోపేతం చేయడం ద్వారా రైతుల ఆదాయం, జీవనోపాధికి తోడ్పాటు అందనుంది.తాటి పుష్పాల నుంచి సేకరించే తీపి రసంతో తయారయ్యే తాటి బెల్లం పొడి భారత సంప్రదాయ తీపి పదార్థాల్లో ఒకటి. దీనికి విలువ జోడించిన ఉత్పత్తిగా అంతర్జాతీయ మార్కెట్లలో విస్తరించే అవకాశాలున్నాయి. తమిళనాడు వ్యవసాయం, సంస్కృతిలో భాగమైన తాటి చెట్ల ఆధారిత ఉత్పత్తులను ఎగుమతులకు అనువుగా తీర్చిదిద్దడం ద్వారా ఉత్పత్తిదారులతోపాటు సంబంధిత రంగాలకు ప్రయోజనం చేకూరనుంది.అపెడా చైర్మన్ అభిషేక్ దేవ్ ఈ తొలి ఎగుమతి సరుకును జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో అపెడా కార్యదర్శి డాక్టర్ శాశ్వతి బోస్, సీనియర్ అధికారులు, ఎగుమతి సంస్థల ప్రతినిధులు, అంతర్జాతీయ భాగస్వాములు, అభ్యుదయ వరి రైతులు, ఇతర భాగస్వాములు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాల అమలు, మార్కెట్ అభివృద్ధి, భారత ఉత్పత్తిదారులకు విదేశీ కొనుగోలుదారులతో అనుసంధానం కల్పించడం ద్వారా ధ్రువీకృత సేంద్రియ, విలువ జోడించిన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహిస్తున్నట్లు అపెడా తెలిపింది. బల్గేరియాకు ప్రారంభమైన ఈ ఎగుమతి భారత సంప్రదాయ ఉత్పత్తులకు మరిన్ని విదేశీ మార్కెట్లలో అవకాశాలు కల్పించగలదని పేర్కొంది.

డాక్టర్ దీనదయాళ్‌కు శిష్యుల అక్షర నివాళి

జన్మదిన వేడుకల్లో 'ఏ ట్రిబ్యూట్ టు గురు' పుస్తకం



ప్రముఖ చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టీ) శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ దీనదయాళ్ జన్మదిన వేడుకలు షెనాయ్ ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ పిళ్లై, శిష్యులు కలిసి తమ గురువు పట్ల కృతజ్ఞతను చాటుతూ 'ఏ ట్రిబ్యూట్ టు గురు --- ఏ జర్నీ ఆఫ్ గ్రాటిట్యూడ్, గైడెన్స్ అండ్ హయ్యర్ అలైన్‌మెంట్' పేరుతో పుస్తకాన్ని రూపొందించారు. గురువుగా ఆయన అందించిన మార్గదర్శకత్వానికి, తమ వృత్తి ప్రయాణంలో కల్పించిన స్ఫూర్తికి అక్షర రూపంలో గౌరవం సమర్పించారు.మూడు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగిన డాక్టర్ దీనదయాళ్ ఈఎన్‌టీ వైద్యరంగంలో విశిష్ట గుర్తింపు పొందారు. దేశంలో ఈఎన్‌టీ శస్త్రచికిత్సల్లో రేడియో ఫ్రీక్వెన్సీ సాంకేతికతను ప్రవేశపెట్టిన మార్గదర్శకుడిగా నిలిచారు. దక్షిణ భారతదేశంలో లాలాజల గ్రంథుల నాళాలకు సంబంధించిన సమస్యల నిర్ధారణ, చికిత్సకు ఉపయోగించే సయాలెండోస్కోపీ విధానాన్ని పరిచయం చేయడంలోనూ ముందున్నారు.వైద్యరంగానికి అందించిన సేవలకు గుర్తింపుగా 2010లో 'భారతీయ చికిత్సక్ రత్న' పురస్కారాన్ని అందుకున్నారు. ఈఎన్‌టీ వైద్యానికి సంబంధించిన ప్రత్యేక పుస్తకాలను రచించి, తన అనుభవాన్ని భావితరాల వైద్యులకు అందించారు. వైద్యుడిగా, రచయితగా, గురువుగా ఆయన చేసిన కృషిని ప్రతిబింబిస్తూ శిష్యులు రూపొందించిన ఈ పుస్తకం జన్మదిన వేడుకలకు ప్రత్యేకతను చేకూర్చింది.

నేడు బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ అవార్డ్స్-2026 వేడుకలు



ఈ నెల 17 వ తేదీ ఉదయం 11 గంటల నుండి హైదరాబాద్ శిల్పకళా వేదికలో బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ అవార్డ్స్-2026 వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. శిల్పకళా వేదికలో చేస్తున్న ఏర్పాట్లను నేటి ఉదయం ఆయన పరిశీలించారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ , తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి ముకుంద రెడ్డి, క్రియేటివ్ డైరెక్టర్ కొండ రాజు, టీ జి ఎఫ్ డి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు, ఐ అండ్ పి ఆర్ అదనపు సంచాలకులు డి ఎస్ జగన్, యాంకర్ ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.

ఈ ఛాలెంజ్ 5 కేటగిరీల్లో ఎంపిక అయిన 35 మంది యంగ్ ఫిల్మ్ మేకర్స్ కు అవార్డులు ముఖ్య అతిథులు అందజేస్తారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ .రేవంత్ రెడ్డి ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రోడ్లు , భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐ .టి. ఈ.సి. , పరిశ్రమలు, వాణిజ్య, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ప్రజా ప్రతినిధులు , సినిమా రంగ ప్రముఖులు, తదితరులు పాల్గొంటారు. బతుకమ్మ పండుగ ను పురస్కరించుకుని తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2 వ యంగ్ ఇండియా ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్ ఛాలెంజ్-2026 లో భాగంగా 5 కేటగిరీల పోటీలలో పాల్గొనేందుకు 2,670 మంది ఔత్సాహికులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఎంట్రీల పరిశీలన, అవార్డులకు ఎంపికకు ప్రతి కేటగిరీకి ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు. 1)ఫిల్మ్, 2)సాంగ్స్, 3)ఫోక్ సాంగ్స్, 4)ఇన్ఫ్లూయెన్సర్స్ కేటగిరీల్లో ప్రతి కేటగిరీలో మొదటి బహుమతిగా రూ.3 లక్షలు, ద్వితీయ బహుమతిగా రూ.2 లక్షలు, తృతీయ బహుమతిగా రూ.1 లక్ష చొప్పున అందజేస్తారు ఈ 4 కేటగిరీలో ప్రతి కేటగిరీలో 5 కన్సోలేషన్ బహుమతుల కింద ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున ఇస్తారు. అలాగే 5 వ కేటగిరీ ఆర్టికల్స్ కేటగిరీ అవార్డ్స్ కింద ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల కింద రూ.3 లక్షలు, రూ. 2 లక్షలు, రూ 1 లక్ష చొప్పున అందజేస్తారు .

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

'నార్నియా: ది మెజీషియన్స్ నెఫ్యూ' ట్రైలర్ విడుదల - 2027 ఫిబ్రవరి 12న విడుదల

జన తెలంగాణ సినిమా

ప్రముఖ దర్శకురాలు గ్రెటా గెర్విగ్ తెరకెక్కిస్తున్న కొత్త ఫాంటసీ చిత్రం 'నార్నియా: ది మెజీషియన్స్ నెఫ్యూ' ట్రైలర్ విడుదలైంది. సీ.ఎస్. లూయిస్ రాసిన ప్రసిద్ధ నవల ఆధారంగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. మాయాజాలం, ఉత్కంఠ, అద్భుతమైన పాత్రలతో ప్రేక్షకులను మరో కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లేందుకు ఈ చిత్రం సిద్ధమవుతోంది. ఈ సినిమా 2027 ఫిబ్రవరి 12న భారతదేశంలో థియేటర్లలో విడుదల కానుంది.

ఈ చిత్ర ట్రైలర్‌లో నార్నియా అనే అద్భుత ప్రపంచాన్ని పరిచయం చేశారు. డేవిడ్ మెక్‌కెన్నా డిగరీ కిర్క్ పాత్రలో, బీట్రైస్ క్యాంప్‌బెల్ పాలీ ప్లమ్మర్ పాత్రలో కనిపించనున్నారు. వీరిద్దరి ప్రయాణం నార్నియా అనే మాయా ప్రపంచంలోకి తీసుకెళుతుంది. ఎమ్మా మాకీ యువ జాడిస్ పాత్రలో, డేనియల్ క్రెయిగ్ అంకుల్ ఆండ్రూ పాత్రలో నటిస్తున్నారు. కేరీ ముల్లిగన్, కోబ్నా హోల్డ్‌బ్రూక్-స్మిత్, మెరిల్ స్ట్రీప్ తదితరులు కూడా ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

'బార్బీ' వంటి ప్రపంచవ్యాప్తంగా విజయం సాధించిన చిత్రాన్ని తెరకెక్కించిన గ్రెటా గెర్విగ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో విడుదలైన ఫస్ట్‌లుక్‌లో జాడిస్‌తో పాటు డిగరీ, పాలీ పాత్రలను పరిచయం చేశారు. తాజాగా విడుదలైన ట్రైలర్‌తో సినిమాలోని పాత్రలు, కథా ప్రపంచంపై ప్రేక్షకులకు మరింత స్పష్టత వచ్చింది.

సీ.ఎస్. లూయిస్ రాసిన 'ది క్రానికల్స్ ఆఫ్ నార్నియా' పుస్తకాల ప్రచురణ క్రమంలో 'ది మెజీషియన్స్ నెఫ్యూ' ఆరో పుస్తకం. అయితే కథాక్రమం ప్రకారం ఇది 'ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్'కు ముందు జరిగే సంఘటనలను వివరిస్తుంది. నార్నియా ప్రపంచం ఎలా ఆవిర్భవించిందనే విషయాన్ని ఈ కథ ప్రధానంగా చూపిస్తుంది.

నెట్‌ఫ్లిక్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ రీలీజింగ్ ఇంటర్నేషనల్ పంపిణీ చేస్తోంది. 'నార్నియా: ది మెజీషియన్స్ నెఫ్యూ' 2027 ఫిబ్రవరి 12న భారతదేశంలో థియేటర్లలో విడుదల కానుంది.



కొత్త కబురు వినిపించారు

కథానాయకుడు సాయిదుర్గా తేజ్ కొత్త కబురు వినిపించారు. గురువారం పుట్టినరోజు సందర్భంగా తన 19వ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. 'సేవ్ ది టైగర్స్' వెబ్‌సిరీస్‌తో మెప్పించిన తేజ కాకుమానుని ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం చేయనున్నారు. దీన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై అనిల్ సుంకర నిర్మిస్తున్నారు. అందర్నీ అలరించే ఓ విభిన్నమైన కథతో తేజ ఈ సినిమాని తెరకెక్కించనున్నారని.. ఇందులో సాయి తేజ్ మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో అలరించనున్నారని.. ఇది ఆయన స్క్రీన్ పర్సనాలిటీలోని మరో కోణాన్ని ఆవిష్కరించేలా ఉంటుందని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమా రెగ్యులర్ చిత్రీకరణ ఈనెలలోనే మొదలు కానుంది. ఇందులోని ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలోనే ప్రకటించనున్నారు. ఇక ప్రస్తుతం సాయితేజ్ నటించిన 'సంబరాల ఏటి గట్టు' నిర్మాణానంతర పనుల్లో ఉండగా.. ఇది వచ్చే సంక్రాంతి సందర్భంగా జనవరి 12న థియేటర్లలోకి రానుంది. గురువారం తేజు పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి ఓ కొత్త పోస్టర్‌తో తనకి శుభాకాంక్షలు తెలిపింది ఆ చిత్ర బృందం.



సుబ్బులక్ష్మి బయోపిక్... ఇప్పటికీ బాధపడుతున్నా: విద్యాబాలన్



ఎం.ఎస్.సుబ్బులక్ష్మి బయోపిక్‌లో నటించాలనే తన కల నెరవేరనందుకు ఎంతో బాధగా ఉందని నటి విద్యాబాలన్ అన్నారు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాన్ని ప్రస్తావించారు."2014లో రాజీవ్ మేనన్‌తో కలిసి ఎం.ఎస్. సుబ్బులక్ష్మిపై సినిమా చేయాలని నిర్ణయించుకున్నాం. కానీ, ఆ సినిమాపై స్టే ఆర్డర్ ఉండటం వల్ల మేము ముందుకు వెళ్లలేకపోయాం. ఎం.ఎస్. సుబ్బులక్ష్మి పాత్రలో నటించడం నా కల. అది తీరనందుకు ఇప్పటికీ బాధపడుతున్నాను. ఆమె పాడిన 'సుప్రభాతం' తోనే మా ఇంట్లో రోజు ప్రారంభమవుతుంది. ఆమె జీవితం గురించి నాకు చాలా విషయాలు తెలుసు. రాజీవ్ స్క్రిప్ట్ కూడా అద్భుతంగా రాశారు. కానీ, ఆ గొప్ప ప్రాజెక్ట్‌ను రూపొందించలేకపోయాం" అని చెప్పారు.ఇక తన కలను ఫొటోషూట్‌తో తీర్చుకున్నట్లు విద్యాబాలన్ తెలిపారు. "రెండేళ్ల క్రితం ఎం.ఎస్ సుబ్బులక్ష్మికి నివాళులర్పిస్తూ ఫొటోషూట్ చేశాం. అవి బాగా వైరల్ అయ్యాయి. ఆ తర్వాత నాకు చాలా అవకాశాలు కూడా వచ్చాయి" అని చెప్పారు. 'ఎం.ఎస్' పేరుతో రష్మిక ప్రధానపాత్రలో సుబ్బులక్ష్మి బయోపిక్ రూపొందుతోన్న విషయం తెలిసిందే. 'ఏ లెగసీ ఆన్ స్క్రీన్' అనేది ఉప శీర్షిక. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రానున్న ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందించనున్నారు.



ఈరోజు బతికిపోయాను దేవుడా.. అనుకునేదాన్ని: అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ నటించిన తాజా చిత్రం 'క్రేజీ కల్యాణం'. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మరోసారి తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడారు. గతంలో వేధింపుల కారణంగా తాను ఎంతగానో కుంగిపోయానని.. ఒక దశలో సినిమాలకు స్వస్తి చెప్పాలని భావించినట్లు ఆమె తెలిపారు."అద్దంలో చూసుకున్నప్పుడు నేనేనా అనిపించేది. ప్రతిరోజు భారంగా జీవితాన్ని నెట్టుకొచ్చాను. ఒక్కరోజు కూడా ఆస్వాదించేలా గడవలేదు. నిరంతరం పోరాడాల్సి వచ్చేది. రోజు ముగిసేసరికి 'ఈరోజు బతికిపోయాను దేవుడా' అనిపించేది. జీవితమే ఓ సవాలుగా మారిపోయింది. ఆ పరిస్థితుల్లో యాక్టింగ్ కూడా మానేద్దాం అనుకున్నా. కానీ, ధైర్యంగా కొనసాగించా" అని అనుపమ వివరించారు.ఇక ఇలాంటి విషయాలపై బహిరంగంగా మాట్లాడినప్పుడు విమర్శలు వస్తాయని భావించానని, కానీ చాలా మంది నుంచి తనకు ఎంతో మద్దతు లభించిందని అనుపమ తెలిపారు. 'నా అనుభవాలు కొందరిలో అయినా ధైర్యం నింపుతాయనుకుంటే.. నేను ఎన్ని విమర్శలకైనా సిద్ధమే' అని చెప్పారు.

మదిలో నిలిచిపోయే ప్రేమకథ సిద్ధం!

జయాపజయాలతో సంబంధం లేకుండా ప్రాధాన్యత కలిగిన పాత్రల్ని ఎంచుకుంటూ.. గ్లామర్‌కు నటనని జోడించి విభిన్నమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు కథానాయిక శ్రీలీల. ఇటీవల దక్షిణాదిలో అగ్రతారల సరసన మెరిసినామె.. ఇప్పుడు హిందీ చిత్రసీమలో సందడి చేసేందుకు సన్నద్ధమయ్యారు. కార్తిక్ ఆర్యన్, శ్రీలీల నాయకానాయికలుగా ఓ ప్రేమ కథ రూపొందుతున్న సంగతి తెలిసిందే. రొమాంటిక్ మ్యూజికల్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని అనురాగ్ బసు తెరకెక్కిస్తున్నారు. భూషణ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఎప్పట్నుంచో ప్రచారంలో ఉన్న ఈ చిత్రం ఎట్టకేలకు అధికారికంగా విడుదల తేదీని ఖరారు చేసుకుంది. ఇంకా పేరు పెట్టని ఈ సినిమాని వచ్చే ఏడాది ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ఇన్‌స్టాలో అధికారికంగా ప్రకటించింది. 'మీ హృదయంలో నిలిచిపోయే ఓ కొత్త కథ.



కౌంట్‌డౌన్ మొదలైంది

ఊహకందని ప్రపంచాన సాగించే సాహస యాత్రతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమయ్యారు నాగచైతన్య. ఆయన కథానాయకుడిగా... ఓ సాహస గాథతో తెరకెక్కుతున్న చిత్రమే 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, సుకుమార్.బి నిర్మాతలు. ఈ చిత్రం డిసెంబరు 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. సరిగ్గా యాభై రోజుల తర్వాత సినిమా విడుదల కానున్న నేపథ్యంలో కౌంట్‌డౌన్ మొదలైందంటూ చిత్రబృందం ఓ ప్రత్యేకమైన పోస్టర్‌ని విడుదల చేసింది. కథ, కథానాయకుడి పాత్రని పరిచయం చేసేలా ఉంది ఆ పోస్టర్. నాగచైతన్య కెరీర్‌లోనే అత్యధిక వ్యయంతో పాన్ ఇండియా హంగులతో రూపొందిన చిత్రమిది. అందుకు దీటుగా... విడుదలకు ముందుగానే ఈ సినిమా వ్యాపారాన్ని పూర్తి చేసుకుంది. పురాణాలతోపాటు, రహస్యాలు, థ్రిల్లింగ్ అంశాలతో ముడిపడిన ఈ చిత్రంలో కథానాయికగా మీనాక్షి చౌదరి నటిస్తున్నారు. స్పర్ష్ శ్రీవాస్తవ కీలక పాత్రని పోషిస్తున్నారు. ప్రస్తుతం తుదిదశ నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. త్వరలోనే ప్రచార కార్యక్రమాల్ని ప్రారంభించనుంది చిత్రబృందం.



Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775